జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






కృష్ణ | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 284 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# రాష్ట్రంలో స్వీయ జనగణన

- వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు
- స్వీయ జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు
- జనగణనలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపు
- మే 1 తేదీ నుంచి ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియ



**అమరావతి**

రాష్ట్రంలో ఈ రోజు నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. 'హౌస్ లిస్టింగ్– హౌస్ సెన్సెస్' కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఈ రోజు ప్రారంభమైంది. se.census.gov.in వెబ్‌సైట్ ద్వారా చంద్రబాబు తన వివరాలను నమోదు చేశారు. ఇందులో మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను జనగణన డైరెక్టర్ జె.నివాస్ సీఎంకి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని చంద్రబాబుకి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఎన్యుమరేటర్ - మిగతా3లో

## మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉంది



- 2019 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చాం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మహిళల భాగస్వామ్యంతోనే దేశం సాధికారతవైపు పయనిస్తుంది
- సమర్థులైన మహిళలు దృఢమైన కుటుంబాలను తయారు చేస్తారు
- దృఢమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి

**అమరావతి**

పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టసవరణ బిల్లులు పార్లమెంట్ ముందుకు రావడాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతించారు. మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉందన్నారు. 2019 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఈ సవరణతో చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. సమర్థులైన మహిళలు దృఢమైన కుటుంబాలను తయారు - మిగతా3లో



## దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేం

- దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు
- మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారన్న ప్రధాని మోదీ
- మహిళల బిల్లు విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపు

## మహిళా సాధికారతకు చరిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధం

- మహిళ రిజర్వేషన్ బిల్లుపై స్పందించిన ప్రధాని మోదీ
- తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవం
- డీలిమిటేషన్‌పై అపోహలు వద్దని విపక్షాలపై కిరణ్ రిజిజు విమర్శలు





## లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

- వాడీవేడి చర్చ- శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్
- బిల్లులపై సభ్యులు ఎన్ని గంటలు కోరినా చర్చ జరపవచ్చు: లోక్‌సభ స్పీకర్
- డీలిమిటేషన్ బిల్లు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

## రోడ్డు ప్రమాద బాధితులకు వరం 'పీఎం రాహత్'

- రూ.1.5 లక్షల వరకు తక్షణ నగదు రహిత చికిత్స
- రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం రాహత్' ద్వారా వైద్య సేవలు
- రూ.లక్షన్నర వరకు తక్షణ నగదు రహిత వైద్య సేవలు అందిస్తున్నామన్న మంత్రి సత్యకుమార్
- దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 45 శాతం మరణాలు ఆంధ్రప్రదేశ్‌లోనే సంభవించడం ఆందోళనకర విషయం



**అమరావతి**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసహాయం అందించడంపై ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రమాద బాధితులకు లక్షన్నర రూపాయల వరకు తక్షణ నగదు రహిత వైద్యసేవలు అందించేందుకు 'పీఎం రాహత్' పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద మొదటి కేసు చిత్తూరు జిల్లాలో నమోదైందని, బాధితుడిని వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించామని చెప్పారు. పీఎం రాహత్ కార్యక్రమంపై విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన - మిగతా3లో



## సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు

- భారత వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త శక్తి
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు జరగాలి : మోదీ
- పశ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుంది



## మా తొలి మిస్సైల్ దాడికే మీ నౌకలు మునిగిపోతాయ్..

- అమెరికాకు ఇరాన్ వార్నింగ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్మూజ్‌కు రక్షక భటుడిగా మారాలనుకుంటున్నారు
- ఇది నిజంగా మీరు చేయాల్సిన పనేనా..?
- అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పనేనా..?

## స్వదేశీ యాంటీషిప్ మిస్సైల్‌ను పరీక్షించిన పాక్ నేవీ



## శాంతి చర్చలు విఫలమైతే మళ్లీ యుద్ధం తప్పదు

- ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక
- "అమెరికా నిఘా సంస్థలు ఇరాన్ ప్రతి కదలికనూ గమనిస్తున్నాయి
- ముఖ్యంగా ఇరాన్ సైనిక చర్యలపై నిఘా ఉంది
- ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ అమెరికా దళాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి

## ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు మరో గుడ్‌న్యూస్



- ఎస్‌ఆర్‌బీఎస్ నిధులు విడుదల
- స్టాఫ్ రిటైర్మెంట్ బెట్ ఫిట్ స్కీం నిధులు వాపస్ చేసేందుకు నిధులు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం
- 8,450 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 75 కోట్లు విడుదల

**అమరావతి**

ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. స్టాఫ్ రిటైర్మెంట్ బెట్ ఫిట్ స్కీం నిధులు వాపస్ చేసేందుకు నిధులు విడుదల చేసింది. [illegible] లోని ఎస్‌ఆర్‌బీఎస్ సభ్యులై పొదుపు చేసిన ఆర్టీసీ ఉద్యోగుల డబ్బు వాపస్ చేయనుంది. 2030 మే నెల వరకు రిటైర్డ్ అయ్యే ఉద్యోగులుకు చెల్లింపులు చేయాలని నిర్ణయించింది. దీంతో 8450 మంది ఆర్టీసీ ఉద్యోగులకు రూ. 75 కోట్లును ప్రభుత్వం విడుదల చేసింది. రిటైర్మెంట్ తర్వాత పింఛన్ - మిగతా3లో



## బిల్లుతో లాభం తప్ప నష్టం జరగదు

- బిల్లుతో దక్షిణాదిలో పార్లమెంట్ స్థానాలు 129 నుంచి 195కు పెరుగుతాయి.
- బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
- విపక్షాల ఆరోపణలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కౌంటర్

# ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు శుభాకాంక్షలు తెలియజేసిన గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు





**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** బాస్ ఇస్ బ్యాక్ అంటూ టిడిపి పార్టీలో కొత్త జోష్ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పదవి గొల్లప్రోలు, పిఠాపురం,లో పండగ వాతావరణం, టిడిపి శ్రేణులు కేక్ కటింగ్ లు, బాణాసంచా పేలుళ్ల సంబరాలు చేసుకుంటున్నా టిడిపి శ్రేణులుపిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కార్యాలయానికి గురువారం గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సర్లు, కార్యకర్తలు బైక్ ర్యాలీ తో గొల్లప్రోలు నుంచి పిఠాపురం బైక్ ర్యాలీతో పిఠాపురం వర్మ కార్యాలయం కు వెళ్లారు. గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు వర్మకు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రేమ, ఆప్యాయతతో వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ మీ అందరి విశ్వాసం, ప్రోత్సాహం, నాకు మరింత బాధ్యతలను, గుర్తు చేస్తుందని, పార్టీ అభివృద్ధి, ప్రజలకు సేవే నా లక్ష్యంగా మరింత కృషి చేస్తానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా నా చెల్లి, అమ్మ, అక్క తమ్ముడిలా మీకు ఎల్లప్పుడూ నేనున్నానంటూ ఆయన తెలియజేశారు, తెలుగుదేశం పార్టీ అంటే ఇది ఒక రాజకీయం పార్టీ మాత్రమే కాదని ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి పోతుందని ఆయన తెలియజేశారు, మీ ఆశీస్సులు, మీప్రేమ, నన్ను మరింత బలంగా తయారు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఒకరికొకరు ఆత్మీయంగా తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరుట్ల 1 వ కాలనిలో భారీఇమమ్ స్వామి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ :-** అనంతపురం జిల్లా కూడేరు మండలం మరుట్ల 1 వ కాలనిలో వెలిసినంటువంటి భారీ ఇమమ్ స్వామి భక్తులకు కోరిన కోర్కెలను కొంగు బంగారం అయ్యేవిధంగా భక్తుల కోరికేలను తీరుస్తున్నాడు. ప్రతీ బెస్తవారం భక్తులలు రాయలసీమ కర్ణాటక లా నుంచి భక్తులు తరలిరావడం విశేషం.భారీ ఇమామ్ స్వామి ని నమ్ముకున్న వారికి తమ కోర్కెలను తీరుస్తున్నాడు అంటూన్న భక్తులు.అలాగే ప్రతీ బెస్తవారం(గురువారం) మరుట్ల 1 వ కాలానికి చెందిన భక్తులు అన్నదానం కూడా చేస్తున్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ధర్మారం:** మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో ఘనంగా ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ప్రిన్సిపల్ అరుణ. ఇంటర్మీడియట్ వృత్తి విద్య కోర్సులో భాగంగా ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గురువారం ధ్రువీకరణ పత్రాలను ప్రిన్సిపల్ అరుణ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందిం చుకున్నప్పుడే భవిష్యత్తులో స్థిరపడుతారని ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. మల్లాపూర్ గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను గుర్తిస్తూ వారిని ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ మొత్తం శిక్షణ కార్యక్రమాన్ని ఒకేషనల్ ట్రైనర్స్ సుప్రజ, పుష్పలత విజయవం తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నరు.

## అధిక ఉష్ణోగ్రతల నుండి జాగ్రత్తలు వహిస్తూ విధులు నిర్వర్తించాలి



**రాజన్న సిరిసిల్ల :** అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు , సిబ్బందికి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వడగాలుల నుండి రక్షణకు కూలింగ్ గ్లాసెస్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...తీవ్ర ఎండల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ మరియు వివిధ బందోబస్తు విధులలో పాల్గొనే వారు నీరు, గ్లూకోజ్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఎండల ప్రభావం తగ్గించే విధంగా తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని,తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగ వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమలపై, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై, మైనర్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారుఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బాధ్యతలతో బాపట్ల గర్వం పెరిగింది ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు శుభాకాంక్షలు సాదు నాగేశ్వరరావు



**బాపట్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించడం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర ఎస్సి సెల్ ప్రచార కార్యదర్శి సాదు నాగేశ్వరరావు తెలిపారు.గురువారం చరవాణి ద్వారా ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బాపట్ల నాయకులకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వడం, ముఖ్యంగా దళిత వర్గాలకు ప్రాధాన్యం కల్పించడం శుభ సూచికమని అన్నారు.ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే సామర్థ్యం తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లాలో బ్రిడ్జిలు, జాతీయ రహదారులు, పర్యాటక అభివృద్ధి వంటి పలు కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ, పార్టీని జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేయడంలో ఎంపీ కీలక పాత్ర పోషిస్తారని సాదు నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.లోక్‌సభ ప్యానల్ స్పీకర్‌గా, అలాగే జాతీయ అధికార ప్రతినిధిగా అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తారని తెలిపారు. బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం తరపున, దళితులందరి తరపున ఎంపీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అలాగే ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు బాపట్ల పార్లమెంటు టిడిపి కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వెట్టి చాకిరి నుంచి విముక్తి... బాపట్లలో నలుగురు యానాదులకు స్వేచ్ఛ



**బాపట్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో వెట్టి చాకిరికి గురైన యానాది గిరిజన కుటుంబానికి చెందిన నలుగురిని అధికారులు రక్షించి, విముక్తి పత్రాలు అందజేసిన సంఘటన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల ఆర్డీవో గ్లోరియా ఆధ్వర్యంలో చెరుకుపల్లి మండలం రాజోలు గ్రామానికి చెందిన ఎస్టీ యానాది కుటుంబంలోని నలుగురు వ్యక్తులను వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించి విడుదల పత్రాలు అందజేశారు.గత ఐదు సంవత్సరాలుగా కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో ఒక రైతు పొలంలో కూలీ పనుల నిమిత్తం తీసుకెళ్లబడిన ఈ కుటుంబ సభ్యులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించిన అధికారులు, వెంటనే స్పందించి వారిని రక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం--1976 ప్రకారం ఇటువంటి అమానుష చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ఇలాంటి సంఘటనలు ఎదురైతే భయపడకుండా అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ ఘటన వెలుగులోకి తీసుకురావడంలో సహకరించిన స్వచ్ఛంద సంస్థలు షాడోస్, సిఫార్డ్ ప్రతినిధులు రాజా సాల్మన్, కిషోర్‌లను ఆమె అభినందించారు.విముక్తి పొందిన వారికి ప్రభుత్వం తరపున అందాల్సిన పథకాలు, ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేయబడుతాయని తెలిపారు.

## చిన్నారి కళాకారిణి కి ఘన సత్కారం




**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాత పట్నం.** ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా స్థానిక పాతపట్నం ఆదర్శ పాఠశాల బోటనీ ఉపాధ్యాయులు బల్లెడ అప్పలరాజు కుమార్తె బల్లెడ లక్ష్మీ సహస్ర ను బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు గణంగా సన్మానించారు చిన్నారి లక్ష్మీ సహస్ర చిన్న వయసులోనే యూనివర్సల్ ఆర్టిస్ట్ అవార్డ్ సాధించినందుకు మరియు అమ్మాయి వేసిన మండల ఆర్ట్స్ , వాష్ పెయింటింగ్, కలర్ పెన్సిల్ వర్క్, వాటర్ పెయింటింగ్ తో వేసిన చిత్రాలు ను చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పాప వేసిన భరతనాట్యం ప్రదర్శనలు, వివేకానంద ఏకపాత్రాభి నయం, డిబేట్ వీడియోలు తిలకించి పాప బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు, పాపకి మంచి తర్ఫీదు ఇస్తే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని అన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించి తల్లిదండ్రులు కు, పుట్టిన ఊరు కు మంచి పేరు తేవాలి అని ఆశీర్వదించారు. అలాగే అప్పల రాజు మాస్టారు అబ్బాయి శ్రీ సంహిత్ నవోదయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందుకు దుశ్శాలువ కప్పి ఆ అబ్బాయి లో ప్రోత్సాహం నింపారు.

## దొర్నిపాడులో ఆలయ భూముల వేలం పాటలు

**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 16 ( టి. అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు లో ఆలయ భూముల వేలంపాట బుధవారం నిర్వహించడం జరిగింది గ్రామంలో వెలసిన శ్రీ మాధవ స్వామి. చౌడేశ్వరి దేవి ఆలయాలకు సంబందించి ఆలయ కార్యనిర్వహన అధికారి వీరయ్య మరియు ఆలయ సొసైటీ చైర్మన్ సిద్ది సత్యనారాయణ ఆధ్వర్యంలో 49 ఎకరాలకు సంబంధించి 6.46 లక్షలు కౌలు ద్వారా వేలంపాటలో వచ్చినట్లు అయన తెలిపారు. ఆదాయం పెరిగినట్లు అధికారులు వెల్లడించారు

## కవిటంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.



**పాలకొల్లు /పోడూరు ప్రజా జ్యోతి ప్రతినిది కొట్టి రామం.ఏప్రిల్ 16.** పోడూరు మండలం కవిటం వంతెన సెంటర్ కు సమీపంలో జలజీవన్ నిధుల నుండి మంజూరైన రూ. కోటి 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి పైపు లైన్ ఏర్పాటుకు ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు యువ నాయకులు పీతాని వెంకట్ గురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ఆచంట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ గ్రామాలలో సురక్షిత మంచి నీటి సరఫరాకు ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయించటం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు కార్యదర్శి బక్క సూర్యనారాయణ టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి, వీరవల్లి దుర్గారావు గుడిమెట్ల నరేంద్రరెడ్డి ఎంపీడీఓ బి మంగకుమారి అర్ డబ్ల్యూ యస్ అధికారులు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు గ్రామ ప్రజలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం

**యువత స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనాలి -- నిపుణుల పిలుపు**



**రాయచోటి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు దీప బ్లడ్ బ్యాంక్ మరియు ఎన్.ఎస్.ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం సమాజానికి అత్యంత అవసరమని అన్నారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని, యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దీప బ్లడ్ బ్యాంక్ జనరల్ సెక్రటరీ ఎం. శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటు అని పేర్కొన్నారు. యువత రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. రక్తదానం మహాదానం అని, దీని ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సమాజంలో ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ, యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ విభాగాధిపతి ఏ. రాజేష్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ యన్ నాగేంద్ర, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలకు తరలిరండి


**దేవినేని ధర్మ తేజ..**



**కంబదూరు ఏప్రిల్16 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని 12 గ్రామపంచాయతీల లో విస్తృతంగా పర్యటించిన టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ, ఈ సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేది(సోమవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జన్మదిన సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజా వేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసేవారికి మూడు లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రక్తదాన కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మండల కన్వీనర్ శివన్న, దండా వెంకటేశులు, మాజీ ఉపసర్పంచ్ షఫీ, ఎర్రి స్వామి,మారుతీ కాన్వెంట్ సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, యువ నాయకుడు బిల్లే ప్రభాకర్, గంగిరెడ్డి, ముత్యాలు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఆదిశంకర జయంతి ఉత్సవాలు

**ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** జమ్మలమడుగు తాలూకా మైలవరం మండలం గొల్లపల్లె గ్రామంలో 23-04-2026 గురువారం శ్రీ గురుదక్షిణామూర్తి పాదుక పూజ మరియు శ్రీ ఆదిశంకర జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ ధార్మిక కార్యక్రమాలు, హోమాలు, ప్రవచనాలు నిర్వహించబడనున్నాయి. ఉదయం 5-00 గంటలకు శ్రీ గురుదక్షిణామూర్తికి, గురుపాదుకలకు అభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 6-30 గంటలకు మహామృత్యుంజయ మేధా దక్షిణామూర్తి హోమం నిర్వహించబడుతుంది. ఈ హోమం సమస్త గ్రహదోష నివారణకు, సంతాన మరియు ఉద్యోగ ప్రాప్తికి శుభప్రదమని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8-30 గంటలకు ఉపాహార ప్రసాదం పంపిణీ చేయబడుతుంది. తరువాత ఉదయం 9-00 గంటలకు భగవద్గీత పారాయణం, ఓం నమఃశివాయ మంత్రజపం జరుగుతుంది. ఉదయం 9-45 గంటలకు శ్రీ గురుదక్షిణామూర్తికి సహస్ర గంధార్చన, గురుపాదుకలకు పుష్పార్చన విశేషంగా నిర్వహించబడుతుంది. ఉదయం 10-30 గంటలకు ప్రముఖ స్వామీజీలు జ్ఞాన, భక్తి, ధార్మిక ప్రవచనాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పూజ్యపాద శ్రీ అభినవ శంకరానంద స్వాముల వారు (వేదాంతగీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు), పూజ్యపాద శ్రీ శివ యోగేంద్ర స్వాముల వారు




(గీతాశ్రమం, మడకశిర), పూజ్యపాద శ్రీ శాంతానంద సరస్వతి స్వాముల వారు (బ్రహ్మవిద్యాకుటీర్, హైదరాబాద్) పాల్గొంటారు. అదేవిధంగా శ్రీ రాఘవానంద స్వామి, శ్రీ అశోక్ స్వామి (కాశిరెడ్డి నాయన ఆశ్రమం, నంద్యాల), శ్రీ జయరామిరెడ్డి గారు (నందికోట్కూరు) కూడా ప్రసంగించను




న్నారు. మధ్యాహ్నం 1-00 గంటలకు మహా గురుప్రసాద వితరణ జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2-00 గంటల నుండి భజన బృందాలచే భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఉపాధి హామీ నిధులతో మంచినీటి చెరువు పూడిక తీత పనులు ప్రారంభం.



**పాలకొల్లు ప్రజా జ్యోతి ప్రతినిధి కొట్టి** రామం. ఏప్రియల్ 16. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం శివారు అప్పి చెరువు వద్ద ఉపాధి హామీ నిధులతో పంచాయతీ మంచినీటి చెరువు పూడిక తీత పనులు గురువారం ప్రారంబించారు. ఈ సందర్భంగా నీటిసంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు మాట్లాడుతూ అప్పిచెర్వు లోని మంచినీటి చెర్వు మట్టి పూడిపోవటంతో స్థానిక కూటమి నాయకులతో కలిసి జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. మంత్రివర్యులు స్పందించి చెరువు పూడిక తీతకు ఉపాధి హామీ నిధులతో పూడికతీత పనులు చేపట్టా లని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పనులు ఉపాధి శ్రామికులతో చేపట్టి ప్రారంభించటం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తానేటి బాబురావు ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ సొసైటీ అధ్యక్షులు కడల ఆంజనేయులు దేవస్థానం చైర్మన్ తంగెళ్ల సత్యనారాయణ బూత్ కన్వీనర్ జక్కంశెట్టి నాగరాజు టీడీపీ గ్రామ కార్యదర్శి దిద్దే హరికృష్ణ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గజ్జహల్లి గ్రామంలో కలుషిత తాగునీటి సరఫరా....!



**హొళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి-** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో తాగునీటి సమస్య జటిలంగా మారిందనీ ,గత కొన్ని రోజులుగా గ్రామంలో సరఫరా అవుతున్న నీరు పూర్తిగా కలుషితం కావడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలోని కుళాయిల ద్వారా వస్తున్న నీరు తాగడానికి ఏమాత్రం పనికిరాకుండా పోయిందనీ,నీటి రంగు మారిపోవడమే కాకుండా, విపరీత మైన దుర్వాసన వస్తోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల కుళాయిల నుండి నేరుగా చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని అన్నారు. ఈ నీటిని తాగటం వల్ల గ్రామంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటి సరఫరా వల్ల జ్వరం, విరేచనాలు వంటి సమస్యలతో పాటు చర్మ వ్యాధులు సోకే అవకాశం ఉందని బాధితులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ నీటి ప్రభావంతో త్వరగా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్ష ణమే స్పందించి, సురక్షితమైన తాగునీటిని అందించాలని గజ్జహల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాపుగోంపల్లిలో చూపరులను ఆకర్షిస్తున్న మామిడి చెట్టు




**ఎటపాక, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** ప్రకృతి వైచిత్రాలు అప్పుడప్పుడు మానవ మేధస్సుకు సైతం అందని విధంగా ఆశ్చర్యానికి గురిచేస్తుంటాయి. తాజాగా పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామ పంచాయతీలో ఇటువంటి వింతే ఒకటి చోటుచేసుకుంది. గన్నవరం గ్రామ పంచాయతీ కాపుగోంపల్లి కాలనీలో నివాసం ఉంటున్న అల్లాడ ప్రభాకర్ రావు ఇంటి ప్రాంగణంలో ఉన్న ఒక మామిడి చెట్టు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా మామిడి చెట్టుకు సీజన్ సమయంలో కొమ్మకొమ్మకు కాయలు కాయడం సహజం. అయితే, ప్రభాకర్ రావు ఇంటి ఆవరణలోని ఈ చెట్టుకు ఒక ప్రత్యేకత ఉంది. గత ఏడాది ఈ చెట్టు సాధారణంగానే నిండుగా కాయలు కాసింది. కానీ, ఈదురు గాలులకు చెట్టుకు సంబంధించిన ఒక భారీ కొమ్మ విరిగిపడింది. సాధారణంగా కొమ్మ విరిగితే అది ఎండిపోవడమో లేదా దానికి పూత, కాత నిలిచిపోవడమో జరుగుతుంది. కానీ ఇక్కడ సీన్ రివర్స్ అయ్యింది. చెట్టుకు నిటారుగా ఉన్న మిగతా కొమ్మల కంటే, విరిగిగా మిగిలి ఉన్న సుమారు ఆరు అడుగుల చిన్న కొమ్మకే ఈ ఏడాది అసాధారణ రీతిలో కాయలు కాశాయి. అది కూడా సాదాసీదాగా కాకుండా, గుత్తులు గుత్తులుగా.. విరగకాయడం విశేషం. ఒకే కొమ్మకు వింతగా, చిత్రంగా గుత్తులు కట్టిన మామిడి కాయలను చూసేందుకు చుట్టుపక్కల వారు తండోపతండాలుగా తరలివస్తున్నారు. విరిగిన కొమ్మకు ప్రాణం పోసుకున్నట్లుగా కాయలు కాయడం దైవ లీలని కొందరు, ప్రకృతి వింతని మరికొందరు చర్చించుకుంటు న్నారు. ఏది ఏమైనా, ఎండల తీవ్రతలోనూ పచ్చని మామిడి కాయలతో కళకళలాడుతున్న ఆ కొమ్మ ఇప్పుడు కాపుగోం పల్లిలో టాక్ ఆఫ్ ది విలేజ్ గా మారింది.

# ప్రజా సమస్యలకై ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్. ఎమ్మెల్యే ఎంజీఆర్ వీలున్నంత వేగంగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈరోజు "ప్రజాదర్బార్" నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ,ఈ దర్బార్ కు సంబందించి 42 రెవెన్యూ, సీఎంఆర్ఎఫ్ పెన్షన్ త్రాగునీరు రహదారులు తదితర సమస్యలపై ప్రజలు నుంచి నేరుగా వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇక మీదట తరచూ "ప్రజా దర్బార్" లను నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# కర్నూలు జిల్లా చిలకలడోన వద్ద రోడ్డు ప్రమాదం 8 మంది మృతి



**నంద్యాల ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి** కర్నూలు జిల్లా చిలకడోన దగ్గర భక్తులతో వెళ్తున్న ఓ బొలేరో వాహనం మంత్రాలయం సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టి 8 మంది భక్తులు మృతి చెందిన ఘటన కర్నూలు జిల్లాలో వెలుగు చూసింది. వీళ్లంతా మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళు ్ఒడగా మరో పదినిమిషాల్లో అంతా ఆలయానికి చేరతారనగా సరిగ్గా చిలకలడోన దగ్గర సిమెంట్ కంకర ట్యాంకర్‌ను ఢీకొట్టింది. లారీ బలంగా ఢీకొట్టడంతో బొలేరో వ్యాన్‌లో ఉన్న వారిలో 8 మంది అక్కడికక్కడే చనిపోయారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. 3 సంవత్సరాల బాలికతోపాటు వ్యాన్ డ్రైవర్ కూడా స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. అలాగే ప్రమాదంలో మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌లకు తరలించారు. అనంతరం వాహనంలో చిక్కుకుపోయిన మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. గాయపడ్డ వాళ్లలో కొందరికి సీరియస్‌గా ఉండడంతో వాళ్లను కర్నూలుకి షిఫ్ట్ చేసే అవకాశం ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు మృతులంతా కర్నాటక వాసులుగా గుర్తించారు.

## కాగువాడ లో స్వచ్ఛ రథం కార్యక్రమానికి శ్రీకారం.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** కాగువాడ గ్రామంలో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించేందుకు స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. స్పెషల్ ఆఫీసర్ బి కృష్ణ రావు , సెక్రటరీ యస్ పి సమత, గ్రామ మాజీ సర్పంచ్ నల్లి జగదీశ్వరరావు స్థానికసచివాలయం అధికారులు, నాయకులు,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో . స్వచ్ఛ రథం ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఇనుము, పాత పుస్తకాలు వంటి పొడి చెత్తను ఈ రథానికి అందజేస్తే, వాటి బరువుకు సరిపడా నిత్యావసర సరుకులను నూనె, పప్పులు, చక్కెర, షాంపూలు మొదలైనవి) అక్కడికక్కడే ఉచితంగా పొందవచ్చు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామస్థాయిలో రీ సర్వే అవగాహన కార్యక్రమాలు




**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 16** మెలియాపుట్టి మండల పరిధిలో వసుంధర గ్రామంలో కూటమి ప్రభుత్వం రైతుల హక్కులను కాపాడేందుకు చేపట్టిన రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామస్థాయిలో వేగంగా అమలవుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభలో పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహన్ రావు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. భూములుపై స్పష్టమైన హక్కులు, విభేదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న రైతులు నేరుగా అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పి. వెంకట్రావు, సంతోష్ మాలిక్, సంతోష్ మజ్జి, డిప్యూటీ సర్వే తాసిల్దార్, కె. వెంకట్రావ్, సర్వేయర్ ఉదయ్ కుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ గుంతకల్లు అర్బన్ శాఖ ఎన్నిక



**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) పోరాడుతోందని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు శేష ఫణి రాజు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఎన్నిక ల పరిశీలకులు ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శేష ఫణి రాజు మరియు ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఏపీటీఎఫ్ గుంతకల్లు అర్బన్ శాఖ ను ఎన్నుకోవడం జరిగినది. ఏపీటీఎఫ్ అర్బన్ నూతన కార్యవర్గం గౌరవా ధ్యక్షులు గా రవి కుమార్, అధ్యక్షులుగా ఎం.కే.రాజేష్, ప్రధాన కార్యదర్శిగా కే. లక్ష్మీనారాయణ, ఉపాధ్య క్షులుగా బిఎల్. జ్యోతి మరియు సలీం, కార్యదర్శు లుగా కే. రంగస్వామి మరియు కే.రామచంద్ర, ఎన్నిక కావడం జరిగినది. ఈ కార్యక్రమమునకు గుంతకల్లు రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు సుబ్బారావు, చంద్రశేఖర్, నరసింహులు మరియు ధనంజయ హాజర య్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుంతకల్లు అర్బన్ పరిధిలోగల ఉపాధ్యా యిని ఉపాధ్యాయులందరకు హక్కులకై కలబడు బాధ్యత లకై నిలబడు రీతిలో సేవ చేస్తామని తెలిపారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

పాఠశాల వద్ద బోరుకు మరమ్మతులు



**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా స్థానిక పాఠశాల వద్ద నిలిచిపోయిన బోరు ను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయించి నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబిరసూల్,పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా బుధవారం గ్రామంలో అవసరమైన చోట వీధి దీపాలు అమర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆళ్లగడ్డ ప్రజ్ఞ విద్యార్థుల ప్రభంజనం

**సీనియర్ ఎంపీసీ విభాగం నందు వెయ్యి మార్కులకు గాను బి గీతిక 989 మార్కులతో ఆళ్లగడ్డ తాలూకా ఫస్టుగా నిలిచారు**

**ఎంపీసీ విభాగం నందు ఆళ్లగడ్డ తాలూకా సెకండ్ బి శ్వేత 987మార్కులు.**

**అదేవిధంగా 980 పైన 12 మంది విద్యార్థులు సాధించారు**

**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి ప్రతినిది** నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆళ్లగడ్డ ప్రజ్ఞ విద్యార్థుల ప్రభంజనం సీనియర్ ఎంపీసీ విభాగం నందు వెయ్యి మార్కులకు గాను బి గీతిక 989 మార్కులతో,ఆళ్లగడ్డ తాలూకా ఫస్టు గా నిలిచారు.ఎంపీసీ విభాగం నందు ఆళ్లగడ్డ తాలూకా సెకండ్ బి శ్వేత 987మార్కులు అదేవిధంగా 980 పైన 12 మంది విద్యార్థులు సాధించారు.సీనియర్ బైపీసీ విభాగం నందువెయ్యికి985 మార్కులతో బి శంషాద్ భాను ఆళ్లగడ్డ తాలూకా ఫస్ట్ గా నిలిచారు. ఆళ్లగడ్డ తాలూకా సెకండ్ గా జి హేమగంగా 981 మార్కులు సాధించారు. సీనియర్ సిఇసి విభాగం నందు ఎస్.ఓబులేసు 937 మార్కులతో కళాశాల ఫస్ట్ గా నిలిచారు. జూనియర్ ఇంటర్ విభాగం నందు ఎంపీసీ నందు 470 మార్కులకు గాను బి తేజశ్రీ 464, ఎస్ రెహానా 464 మార్కులు సాధించి ఇద్దరు ఆళ్లగడ్డ తాలూకా ఫస్ట్ గా నిలిచారు. పి రామచరణ్ రెడ్డి 463 మార్కులు, ఏ మహేశ్వరి 463 మార్కులతో ఆళ్లగడ్డ తాలూకా ద్వితీయ స్థానంలో నిలిచారు.జూనియర్ బైపీసీ విభాగం నందు 455 మార్కులకు గాను పీ లక్ష్మీ చందన 449 మార్కులు సాధించి ఆళ్లగడ్డ తాలూకా ఫస్ట్ నిలిచారు. ఏ మానస 447 మార్కులతో ఆళ్లగడ్డ తాలూకా రెండో స్థానంలో నిలిచారు,జూనియర్స్ సిఇసి విభాగం నందు 500 కు గాను 491 మార్కులతో శివ స్వరూప ఆళ్లగడ్డ తాలూకా మొదటి స్థానంలో నిలిచారు. పి మక్బుల్ హుస్సేన్ 479 మార్కులతో ఆళ్లగడ్డ తాలూకా రెండోస్థానంలో నిలిచారు.ఈ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ప్రజ్ఞ కళాశాల చైర్మెన్ కె.హేమలత రెడ్డి అభినందించారు



## కవులు, కళాకారులను ఆదరించడమే లక్ష్యం

**: బిసి రాజారెడ్డి**

**శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో**

**ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ జీవీఎన్ రాజు, మెజీషియన్ అలి**

**ఆహుతులను అలరించిన మిమిక్రీ, మెజిషియన్ షో**



**బనగానపల్లె ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి ప్రతినిది** కవులు, కళాకారులను ఆదరించడమే లక్ష్యం : బిసి రాజారెడ్డి శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ జీవీఎన్ రాజు, మెజీషియన్ అలి ఆహుతులను అలరించిన మిమిక్రీ, మెజిషియన్ షో కవులు, కళాకారులను ఆదరించడమే మా లక్ష్యమని శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా బుధవారం సాయంత్రం శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు, కళారత్న జీవీఎన్ రాజు, మెజీషియన్ అలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... కొన్ని వందల సంవత్సరాల నుంచి రాజులు, చక్రవర్తులు ప్రజాస్వామ్యవాదులు, కళాపిపాసకులు ఎంతోమంది కవులు, కళాకారులను ఆదరించి ప్రోత్సహించేవారన్నారు. ప్రస్తుత కాలంలో వారిని ఆదరించేవారు రోజురోజుకు కనుమరుగై పోతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ ప్రభావం వల్ల కవులు, కళాకారుల సభలకు ఆదరణ తగ్గిపోతుండడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. నియంతల పాలనను ఎదుర్కొని వారి దుర్మార్గాలను కళలు, కథల రూపంలో ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశాలు, రాష్ట్రాలకు ప్రజాస్వామ్యం తేవడంలో కవులు, కళాకారులదే ముఖ్యపాత్ర అన్నారు. ముఖ్యంగా ఒకప్పుడు రాయలసీమ కవులు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదన్నారు. అన్నమాచార్యులు, వేమన , పుట్టపర్తి నారాయణాచార్యులు, ప్రముఖ కవయిత్రి మొల్ల, కట్టమంచి రామలింగారెడ్డి లాంటి ఎందరో ప్రముఖులు జన్మించిన నేల రాయలసీమ అన్నారు. బుర్రకథ, పిచ్చి కుంట్ల కథ, కోలాటం, జానపదం వంటి వాటికి ఎంతో ప్రజాధరణ ఉండేదన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించే వారిని కూడా అప్పటి ప్రజలు ఎంతో ఆదరించేవారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్య, కళా రంగ సభలు నిర్వహించాలంటే చాలా వ్యయ ప్రయాసలతో పాటు ఖర్చులతో కూడుకున్న పని అన్నారు. కానీ శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి కవులు, కళాకారులు, సినీ నటులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఆదరించాలని కోరారు. అనంతరం మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో ఆహుతలను ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు బలరామయ్య, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, జ్యోతిష్యం వెంకటరాముడు, మక్బుల్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, టి యస్ ఆర్ గోపాల్ రెడ్డి బచ్చు భాస్కర్ పాల్గొన్నారు.కవులు, కళాకారులను ఆదరించడమే మా లక్ష్యమని శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం బిసి గుర్రెడ్డి కాలనీలోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా బుధవారం సాయంత్రం శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు, కళారత్న జీవీఎన్ రాజు, మెజీషియన్ అలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... కొన్ని వందల సంవత్సరాల నుంచి రాజులు, చక్రవర్తులు ప్రజాస్వామ్యవాదులు, కళాపిపాసకులు ఎంతోమంది కవులు, కళాకారులను ఆదరించి ప్రోత్సహించేవారన్నారు. ప్రస్తుత కాలంలో వారిని ఆదరించేవారు రోజురోజుకు కనుమరుగై పోతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ ప్రభావం వల్ల కవులు, కళాకారుల సభలకు ఆదరణ తగ్గిపోతుండడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. నియంతల పాలనను ఎదుర్కొని వారి దుర్మార్గాలను కళలు, కథల రూపంలో ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశాలు, రాష్ట్రాలకు ప్రజాస్వామ్యం తేవడంలో కవులు, కళాకారులదే ముఖ్యపాత్ర అన్నారు. ముఖ్యంగా ఒకప్పుడు రాయలసీమ కవులు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదన్నారు. అన్నమాచార్యులు, వేమన పుట్టపర్తి నారాయణాచార్యులు, ప్రముఖ కవయిత్రి మొల్ల, కట్టమంచి రామలింగారెడ్డి లాంటి ఎందరో ప్రముఖులు జన్మించిన నేల రాయలసీమ అన్నారు. బుర్రకథ, పిచ్చి కుంట్ల కథ, కోలాటం, జానపదం వంటి వాటికి ఎంతో ప్రజాధరణ ఉండేదన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించే వారిని కూడా అప్పటి ప్రజలు ఎంతో ఆదరించేవారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్య, కళా రంగ సభలు నిర్వహించాలంటే చాలా వ్యయ ప్రయాసలతో పాటు ఖర్చులతో కూడుకున్న పని అన్నారు. కానీ శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి కవులు, కళాకారులు, సినీ నటులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఆదరించాలని కోరారు. అనంతరం మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో ఆహుతలను ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు బలరామయ్య, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, జ్యోతిష్యం వెంకటరాముడు, మక్బుల్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, టి యస్ ఆర్ గోపాల్ రెడ్డి బచ్చు భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యలో అత్యున్నత స్థానం పొందాలంటే మార్గం ఇదే ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు.




**శ్రీ సత్య సాయి జిల్లా: ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 16:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:జగరాజుపల్లి గ్రామ సమీపంలోని మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులలో ఉన్నతమైన జ్ఞానం ఎలా వృద్ధి చెందుతుంది అన్న అంశంపై కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా భాస్కర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ లక్ష్యాన్ని చేరుకోవాలంటే తమలోని పరబ్రహ్మ శక్తులను అనవసరమైన కార్యాలకు వినియోగించరాదని చెడు చూడటం వినటం మాట్లాడటం వంటి కార్యక్రమాల ద్వారా శక్తి విచ్ఛిన్నమవుతుందని చదువు మీద మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలియజేశారు అంతేకాకుండా విద్యార్థులలో 60% కంటే ఐక్యూ లెవెల్స్ పెరిగినవారు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని 80% చేరుకుంటే గ్రూప్ టూ ఉద్యోగాలు పొందగలరని నూరు పర్సెంట్ ఐక్యూ పెంచుకున్న వారు గ్రూప్ వన్ సాధిస్తారని ఆపై ఐక్యూ ఉన్నవారు ఐఏఎస్ కొట్టగలరని తెలియజేశారు ఐక్యూ పెంచుకోవాలంటే శరీరాన్ని వ్యాయామంతో ఆసనంతో ఆరోగ్యంగా ఉంచుకొని పద్ధతి ప్రకారం ప్రాణాయామం చేసి విశ్వశక్తిని తనలోకి నింపుకొని పెంచుకొని నాడి మండలాన్ని శక్తివంతం చేసి మేధస్సును పెంచుకోవాలని తద్వారా ఉత్తమమైన ఉద్యోగం పరిశ్రమలు అత్యుత్తమమైన రాజకీయాలు వంటి వాటిలో రాణించగలరని తెలియజేశారు తదనంతరం నేర్చుకున్న విద్యలను జీవన పర్యంతం పాటిస్తామని ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## కొగిలతోటలో గడ్డివాములు దగ్ధం

**రైతుల శ్రమ బుగ్గిపాలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం**



**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలం కొగిలతోట గ్రామంలో రైతులు ఎంతో కష్టపడి నిల్వ చేసుకున్న 3 గడ్డివాములు దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతులు పెద్ద తాయన్న కు చెందిన సుమారు 4 ఎకరాల గడ్డివాము,రైతు చిన్న తాయన్న కు చెందిన సుమారు 3 ఎకరాల గడ్డివాము,రైతు సిద్ధప్ప కు చెందిన సుమారు 7 ఎకరాల గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయని తెలిపారు.పశువుల మేత కోసం ఎంతో వ్యయప్రయాసలకోర్చి సిద్ధం చేసుకున్న గడ్డివాములు కళ్ల ముందే బూడిదవ్వడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వేసవి కాలంలో ఎంతో విలువైన గడ్డివాములు ఇలా మంటల్లో కాలిపోవడంతో తమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏడాది పొడవునా పశువులకు ఆధారం కావాల్సిన గడ్డి ఇలా కాలిపోవడంతో ఏం చేయాలో పాలుపోవడం లేదని బాధిత రైతులు వాపోయారు.నష్టపోయిన రైతులందరూ సామాన్య కుటుంబాలకు చెందిన వారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి,తగిన నష్టపరిహారం అందించి అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులకు ఘన సత్కారం

**కూనవరం సిపిఎం ఆధ్వర్యంలో అభినందనలు**



**కూనవరం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం టేకులబోరు జూనియర్ కళాశాలలో బైపీసీ, ఎంపీసీ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను సిపిఎం పార్టీ కూనవరం మండల, జిల్లా నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ, టేకులబోరు జూనియర్ కళాశాల నుండి నాలుగు మండలాల్లో టాపర్‌గా నిలిచిన జక్కుల సౌమ్య బైపీసీ విభాగంలో 960 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారని తెలిపారు. కోతుల గుట్టలో ఉన్న ఏ.పి టి. డబ్ల్యూ.ఆర్ కాలేజీ విద్యార్థిని బందారు వర్షిత 960/1000 మార్కులు సాధించారని అలాగే శ్రీ వర్షిని 880 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా, ఎంపీసీ విభాగంలో పసుపులేటి ప్రేమ్ చంద్ 451 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి వారి కృషి, పట్టుదలతో పాటు కుటుంబ సభ్యుల సహకారం, కళాశాల ఉపాధ్యాయుల శ్రమ కీలకమని అన్నారు. సాధారణ కూలీ కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయమని, ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ప్రజలు గుర్తించాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే వరకు క్రమశిక్షణతో, పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యను ప్రోత్సహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారం జయసుధ, తాళ్లూరి శ్రీనివాసరావు, కొండఈశ్వర్లు, తలగాని నాగరాజు, గడ్డిపాటి షణ్ముఖరావు, జెర్మియా, ఆవుల సత్యనారాయణ, రిటైర్డ్ ఆర్మీ ఆశీర్వాదం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..



**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాక కర్ణాటక,తెలంగాణ,మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు.దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా ఈ ఓ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయిబాబా ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యా రంగంలో మరో కీలక ముందడుగు వేసింది



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి)** బద్వేల్‌లో మొట్టమొదటిగా సరిగ్గా ను ఉపయోగిస్తున్న పాఠశాలగా నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గుర్తింపు పొందింది. ఆధునిక విద్యను, సాంకేతికతను సమన్వయం చేస్తూ విద్యార్థులకు మరింత ప్రభావవంతమైన ఆసక్తికరమైన, భవిష్యత్-సన్నద్ధమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కొత్త ఆవిష్కరణను పాఠశాల ప్రవేశపెట్టింది. సాంకేతికతతో పనిచేసే ఈ రోబోటిక్ టీచర్ ద్వారా విద్యార్థులు కొత్త తరహా అభ్యాస అనుభవాన్ని పొందనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జిజ్ఞాస, సృజనాత్మకత, డిజిటల్ నైపుణ్యాలు మరింత పెరగనున్నాయి. ఇలాంటి ఆధునిక విద్యా పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, బద్వేల్ విద్యా అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తోంది.

# అరుణోదయ స్కూల్‌లో ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ విజేతలకు ఘన సత్కారం





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :**-యం. నరేష్.పాతపట్నం భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (నిర్వహించిన) ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఐటివో గణిత శాస్త్ర పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన కొరసవాడలోని అరుణోదయ విద్యార్థులకు సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పరీక్షలో మొదటి మరియు రెండవ రౌండ్లలో మొత్తం 30 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. అందులో విజేతలైన 20 మందిలో 8 మందికి బంగారు పథకాలు, 5 మందికి వెండి పథకాలు, 7 మందికి కాంస్య పథకాలు మరియు సర్టిఫికెట్స్ సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంఈఓ తిరుమల రావు హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామ పెద్దలు మంచు కృషా ్ణరావు ,మద్దు రామారావు, మొర్రి లోకేశ్వరరావు మాస్టర్ కర్రి లక్ష్మీనారాయణ బాడాన అప్పలనాయుడు మాస్టారు నల్లి జగదీశ్వరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అరుణోదయ స్కూల్ ప్రిన్సిపాల్ జి. విజయ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందం కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేయడం జరిగింది. "ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఐటివో రౌండ్--2లో మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ర్యాంకులు సాధించారు. వారి రాష్ట్ర ర్యాంకులు వరుసగా: 5,17,28,31,32,41, 42,45, 46, 49,51,52,53, 58,59, 61, 64,65, 66, 67,68, 69,70, 71,72, 73,95,105, 106, 108.ఈ విశిష్ట విజయాన్ని సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తు న్నాము. వారి కృషి, పట్టుదల మా పాఠశాలకు గర్వకారణం.

# నేడు ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), - ఏప్రిల్ -16 :** ఆచంట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ (ఏఎంసీ) ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆచంట ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు టిడిపి యువ నాయకుడు పితాని వెంకట్ హాజరవుతారన్నారు.పశు వైద్య శాఖ నుండి పశువైద్య సహాయ సంచాలకులు, మండల పశు వైద్య అధికారులు, సిబ్బంది పశువులను పరీక్ష నిర్వహించి అవసరమైన ఉచిత మందులు అందజేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరం నల్ల వెంకయ్య చెరువు, పోడూరు సమీపంలో కేత లోయదాసు పశు మఖం వద్ద నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళ్లర్పించిన మాధవరావు దేశాయ్



**నందవరం ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** టిడిపి కార్యకర్త బోయ రామాంజనేయులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.గత వారం రోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రి నందు చేరారు.ఆరోగ్యం కుదట పడకపోవడంతో బుధవారం ఆయన తుది శ్వాస వదిలారు.ఆయన మరణంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమైయ్యారు.ఆయన మరణం గ్రామం,టిడిపి శ్రేణుల్లో తీవ్రమైన బాధను మిగిల్చింది. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ ఆయన నివాసానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కార్యక్రమాలలో ఆయన ఉత్సాహంగా పాల్గొనేవాడు అని తెలిపారు.పార్టీ అభివృద్ధికి రామాంజనేయులు చాలా కాలంగా కృషి చేశారని తెలిపారు.మంచి కార్యకర్తను కోల్పోయామని బాధను వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, చాకలి వెంకటేష్, శ్రీనివాసులు, మల్లికార్జున,పంపయ్య,నరసింహులు పాల్గొన్నారు.

# బనగానపల్లె పట్టణం ఎస్సార్బీసీ కాలనీలో గల ఈద్గా ను రెండు రోజుల క్రితం కూల్చివేశారు





## కాటసాని రామిరెడ్డి హౌస్ అరెస్ట్

**బనగానపల్లె ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె పట్టణం లోని ఎస్సార్బీసీ కాలనిలో ఈద్గాను మంగ్లవారంనాడు కూల్చి వేయడంతో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంఘటన స్థలానికి వెళుతుంటే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ని వెళ్లకుండా పోలీస్ లు అడ్డుకున్నారు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొఉంది కాటసాని రామిరెడ్డి కి నోటీసులు అందచేసి హౌస్ అరెస్ట్ చేశారు పోలీసుల తీరుపై బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండ్డిపడ్డారు కూల్చివేసిన ఈద్గాను సందర్శించడానికి వెళుతుంటే పోలీసులు అడ్డుకున్నారు ఈద్గాను కూల్చివేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు అని పోలీసుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లింలకు సంబంధించిన ధార్మిక ఆధ్యాత్మిక కేంద్రాలను కూల్చివేస్తున్న కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉందా లేదా అని మండిఢపడ్డాడు కూటమి ప్రభుత్వంలో ముస్లింలకు జరుగుతున్న అన్యాయానికి తగిన మూల్యంచుకోక తప్పదు అన్నారు ఈకార్యక్రమంలోఅవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు ,వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖైర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, బనగానపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్,ఎంపిటిసి తాహెర్ ,వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అనిల్, బనగానపల్లె కార్పెంటర్స్ అసోసియేషన్ మహమ్మద్ హుస్సేన్, పెద్దన్న, గాజులవలి, మెకానిక్ అబెద్, గౌండా కలాం, గౌండా మహబూబ్ దాషా,గౌండా వలి,అఖిల్,సుదర్శన్, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు

# డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపండి బిజెపి నేతలు



**దువ్వూరు,ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని దువ్వూరు టు కర్నూల్ రోడ్డులో పోలీస్ స్టేషన్ సమీపంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సక్రమ మార్గంలో పెట్టాలని, రోడ్డుమీద ప్రవహిస్తున్న మురికి నీరు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో దువ్వూరు ఎంపీడీఓ సుబ్బారెడ్డి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ వినతి పత్రాన్ని అందించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని,గత మూడు,నాలుగు సంవత్సరాలు నుంచి మురికి నీరు రోడ్డు మీద ప్రవహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు అమ్మి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రామ ముని రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ బ్రహ్మాచారి, మండల ప్రధాన కార్యదర్శి నేలటూరు రంగనాథ్, పాపినేని నరేష్ రాయల్, నరేంద్ర, రామకృష్ణ చారి, బాలనాగిరెడ్డి, కేశవ రెడ్డి, బాల్ లింగారెడ్డి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న విజయానికి తొలి అడుగులు యూకేజీ స్నాతకోత్సవం





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** రత్నం స్కూల్‌లో జరిగిన యూకేజీ మరియు 5 వ తరగతి విద్యార్థుల స్నాతకోత్సవం చిన్నారుల విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి, హృద్యమైన వేడుకగా సాగింది. చిరునవ్వులు, ఉత్సాహం, మరియు కళ్లలో కలలతో మన చిన్ని పట్టభద్రులు తమ చూడముచ్చటైన గ్రాడ్యుయేషన్ టోపీలు మరియు గౌన్లు ధరించి, కిండర్ గార్టెన్ నుండి ప్రాథమిక విద్యలోకి మరియు ప్రాథమిక విద్యనుండి ప్రాథమికో న్నత విద్యలోకి గర్వంగా అడుగుపెట్టారు అని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు మురిసిపోయారు. ఉత్సాహవంతులు, అంకితభావముతో కూడిన ఉపాధ్యాయులు, గర్వపడే తల్లిదండ్రులు మరియు ఉల్లాసంగా ఉన్న విద్యార్థులు ఈ చిరస్మరణీయ సందర్భానికి సాక్ష్యంగా నిలవడంతో, ఈ వేడుకక గర్వం, ఆనందం, స్ఫూర్తిదాయకమైన, ఆహ్లాదకరమైన కలయికగానిలిచింది. వారి ఉల్లాసభరితమైన బాల్యం నుండి ఆత్మవిశ్వాసంతో నేర్చుకునేవారిగా ఎదిగే వరకు, ఈ కార్యక్రమం వారి ఎదుగుదలకు, ఉత్సుకతకు మరియు తదుపరి పెద్ద అడుగుకు సంసిద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని ముఖ్య అతిథి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఓబులేసు తెలిపారు. పట్టభద్రుల వేడుకలోని మరపురాని క్షణాలు మన యువ విజేతలు చిన్న పట్టభద్రుల గౌన్లలో వేదికపై నడిచి, ప్రకాశవంతమైన చిరునవ్వులతో మరియు సాధించిన విజయ భావనతో తమ సర్టిఫికెట్లను అందుకున్నారు.స్ఫూర్తిదాయకమైన వారి మాటలు:, అంకితభావం గల ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వాహకులు ప్రోత్సాహకరమైన సందేశాలను పంచుకున్నారు, ప్రతిఒక్కరూ ఉత్సాహంతో, ఆత్మవిశ్వాసంతో అభ్యసనాన్ని స్వీకరించేలా ప్రేరేపించారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బలమైన పునాదిని నిర్మించడం, అన్ని సౌకర్యాలు కలిగిన ఉత్తమ స్కూల్స్‌లో ఒకటైన రత్నం స్కూల్, పిల్లలు విద్యాపరంగా,సామాజికంగా మరియు భావోద్వేగపరంగా అభివృద్ధి చెందే సంపూర్ణ అభ్యసన వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉంది అని కరెస్పాండంట్ తలారి రత్నం అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రాథమిక విద్య కీలక పాత్ర పోషిస్తుందని, మరియు ఈ స్నాతకోత్సవం కేవలం ఖఖ+ పూర్తి కావడమే కాకుండా, ఒక ఉత్తేజకరమైన కొత్త అభ్యసన సాహసానికి నాంది పలుకుతుందని అన్నారు.మా యువ పట్టభద్రులు ఒకటో తరగతిలోకి అడుగుపెడుతున్న ఈ శుభ తరుణంలో, వారికి విజయం, జిజ్ఞాస, మరియు పెద్ద కలలు కనే ధైర్యం కలగాలని మేము ఆకాంక్షిస్తున్నామన్నారు. వారి ప్రయాణం ఇప్పుడే మొదలైంది, మరియు వారిని కొత్త విజయాలు మరియు మరింత ఉజ్వలమైన వృత్తుల వైపు నడిపించడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము అన్నారు. 2025-2026 విద్యా సంవత్సరంలో యూకేజీ మరియు 5 వ తరగతి పూర్తి చేసిన చిన్నారులందరికీ చాపాడు మెడికల్ ఆఫీసర్ పి.ఓబులేసు చేతుల మీదుగా పట్టభద్రత ధృవపత్రాలు ప్రదానం చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పిల్లందరిని అనగా ఆడ, మగ పిల్లలందరిని సమానంగా చూడాలని ఆయన తల్లిదండ్రులకు సలహా ఇచ్చారు. అలాగే, వివిధ కార్యకలాపాలలో పిల్లలందరి సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాలు కల్పిస్తున్న రత్నం పాఠశాల విధానాన్ని ఆయన ప్రశంసించారు. పాఠశాల డైరెక్టర్ తలారి శ్రీనాధ్ మాట్లాడుతూ మన సంస్థలోని పాఠ్యప్రణాళిక గురించి, అంటే కార్యకలాపాల ద్వారా నేర్చుకునే ఆటల పద్ధతి గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ అనుభవ పూర్వక అభ్యాసం ద్వారా పిల్లలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా మరియు భావోద్వేగపరంగా బలోపేతం చేయవచ్చని ఆయన తెలిపారు.పిల్లలకు ఖరీదైన వస్తువులు అందించే బదులు, ప్రతిరోజూ అమూల్యమైన జీవిత నైపుణ్యాలను తెలియజేసే నీతి కథలను చెబుతూ వారితో నాణ్యమైన సమయాన్ని గడపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. దేశ సంప్రదాయాలను, సంస్కృతిని పాఠశాలల్లోనూ, ఇళ్లలోనూ క్రమం తప్పకుండా పాటించాలని కూడా ఆయన అన్నారు. ఈ వేడుక తల్లిదండ్రులకు, పిల్లలకు ఒక గొప్ప విందులాంటిది అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బయ్య, ఉఫాద్యాయనీ ఉఫాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా,అనూష, కల్పన,లాల్ బూ అంజలి రాజ కుమారి,ప్రణతి, నాగలక్ష్మి,,జిలాని రజియా హరిత ఫార్వతి, నాగ సుబ్బమ్మ నాగయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతాలు

## దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం





**కూనవరం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆదివాసి గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతాలు నిర్వహించారు. మొత్తం 138 మంది గర్భిణీ స్త్రీలకు స్వీట్స్, చీరలు, గాజులు, పువ్వులు, పండ్లు, తాంబూలం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు కలిపి సుమారు 300 మంది పాల్గొన్నారు. బాలల హక్కుల రాష్ట్ర కమిషనర్ ఉండవల్లి గాంధీ బాబు మాట్లాడుతూ బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, ప్రతి గర్భిణీ మహిళ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పూజ స్వామీజీ, శ్రీ అరుణానంద స్వామీజీ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, స్త్రీమూర్తుల గొప్పతనం గురించి ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, కూటూరు పీహెచ్‌సీ డాక్టర్ శ్రీనివాసరావు, కోతులుగుట్ట సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్, అంగన్‌వాడీ సూపర్వైజర్లు నయోమి, పద్మావతి, వనజాక్షరి, ఎస్సీ-ఎస్టీ హక్కుల సంక్షేమం పోలవరం జిల్లా మొరక సంతోషకుమారి, బీజేపీ మండల మహిళా అధ్యక్షురాలు సోయం సుధారాణి, దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ డివిజన్ సభ్యులు గేద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

### ఏఓ అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు,ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలో రబి పంట కాలంలో సాగు చేసిన జొన్న పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయటానికి,కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసారని గురువారం మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. జొన్న క్వింటా మద్దతు ధర 3699 /- ఈ క్రాప్ లో నమోదైన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం దగ్గర కొనుగోలు కేంద్రం కొరకు రిజిస్ట్రేషన్ అనగా నమోదు చేసుకొని 13 శాతానికి మించి తేమ శాతం ఉండకుండా తేమశాతం పరీక్షించుకొని సివిల్ సప్లై వారి ద్వారా దువ్వూరు మండలం లొ డీసీఎంఎస్ వారు రైతుల దగ్గర నుంచి జొన్న కొనుగోలు చేస్తారని తెలియజేసారు.క జొన్న పండించిన రైతులు విషయాన్నీ గమనించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఫోన్లో ఎక్కువ మాట్లాడద్దు అని తల్లి మందలించడంతో బాలిక ఆత్మహత్య

**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ధోనిముక్కల రోడ్డులో గల కాలనీలో పదవ తరగతి చదువుతున్న బాలిక ఫోన్లో మాట్లాడుతూ చాటింగ్ చేస్తుందని తల్లి మందలించ డంతో బాలిక గురువారం ఆత్మహత్య చేసుకుంది. రూరల్ పోలీసుల తెలిపిన వివరాల మేరకు దోనముక్కల రోడ్డులో కాలనీలో నివాసం ఉంటున్న రజియా ఖాదర్ సాబ్ కు, ఒక కూతురు, ఒక కొడుకు సంతానం కలదు కూతురు షేక్. యాస్మిన్ 16 సం" ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసి ఇంటి వద్దనే ఉంటుంది. ఈమె తరచు ఫోన్లో చాటింగ్ చేస్తూ, ఫోన్లో మాట్లాడుతుంటే తల్లి రజియా ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావు, చాటింగ్ చేస్తున్నావు ఇలా ఫోన్లో మాట్లాడుతూ చాటింగ్ చేయవద్దు అని ఇది మంచి పద్ధతి కాదు అని మందలించ డంతో యాస్మిన్ మనస్థాపా నికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యానుకు వేలాడుతున్న కూతుర్ని చూసి అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి యాస్మిన్ దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు.

## ఏప్రిల్ 26న వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి - ఆర్యవైశ్య కుటుంబాలకు ఆహ్వానం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో ఆర్యవైశ్య సమాజానికి ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాలు ఈ నెల 26వ తేదీ (ఆదివారం) ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని యువజన ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 6 గంటలకు 108 కలశాలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడుతుంది. భక్తులు సమర్పించిన పూజా ద్రవ్యాలతో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరగనుంది.తదుపరి ఉదయం 10.30 గంటలకు మహిళల ఆధ్వర్యంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. మధ్యాహ్నం 11.30 గంటలకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు కొనసాగుతాయని, సాయంత్రం సమయంలో అమ్మవారి తేప్పోత్సవం భక్తి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ మహోత్సవాలను ఆధ్యాత్మిక యాజమాన్యం పర్యవేక్షణలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి దాతలు, యువత, మహిళలు అందరూ సహకరించాలని యువజన ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**విద్యార్థులకు అన్నీ రంగాలపై అవగాహన కలిగివుండాలి**

**సదుపాయాలు, వసతులు సద్వినియోగం చేసుకోవాలి**

**వి.ఆర్.పురం ఎంఇఓ 2, ప్రధానోపాధ్యాయుడు చిచ్చడి బాబురావు**



**ఎటపాక, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు అనీ రంగాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని వి.ఆర్.పురం ఎంఇఓ 2, ప్రధానోపాధ్యాయుడు చిచ్చడి బాబురావు అన్నారు. ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. ఇందులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన వంటకాలు పాఠశాల సిబ్బంది పరిశీలించారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆ వంటకాలను కొనుగోలు చేశారు. ఆద్యంతం సందడి వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలన్నారు. వారిని విద్య వైపు మళ్లించేందుకు అన్నీ విధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోవుల పరిరక్షణ పట్టణ పరిశుభ్రత

**గోవుల యజమానులు గోవులను తమ ఇళ్లకు తిసుకెళ్లాలి**



**బనగానపల్లె( కోవెలకుంట్ల )ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి ప్రతినిది** కోయిలకుంట్ల పట్టణంలో గోవుల పరిరక్షణ, పట్టణ పరిశుభ్రత మరియు ప్రజల భద్రత దృష్ట్యా బనగానపల్లె పట్టణంలో విజయవంతంగా అమలు చేస్తున్న గోవుల పరిరక్షణ విధానాన్ని కోయిలకుంట్లలో కూడా అమలు చేయాలని కోరుతూ, ఆ ప్రాంతానికి చెందిన పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు రాజకీయ నాయకులు కలిసి నా బనగానపల్లె- నా ఆరోగ్యం చైర్మన్ బీసీ ఇందిరా రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన బీసీ ఇందిరా రెడ్డి సమస్య తీవ్రతను తెలుసుకుని తక్షణమే స్పందించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధులు మరియు రద్దీ ప్రాంతాల్లో గోవులను నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో గోవుల యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా గోవుల యజమానులు రోడ్లపై వదిలేసిన గోవులను వెంటనే తమ ఇళ్లకు తీసుకెళ్లాలని, పశువులను సంరక్షణలో ఉంచాలని హెచ్చరించారు. లేనిపక్షంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రోడ్లపై సంచరిస్తున్న గోవులను గుర్తించి గోశాలలకు తరలించే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని కోయిలకుంట్ల ప్రజలకు హామీ ఇచ్చారు.అదేవిధంగా పట్టణంలో శాంతి భద్రతలు, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్వరలో జరగనున్న గణేశ్ చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్వచ్ఛందంగా ప్రకటించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులు సంప్రదాయబద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే బీసీ ఇందిరా రెడ్డి స్పందనపై కోయిలకుంట్ల పట్టణ ప్రజలు, హిందూ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ నిర్ణయాలు అమలులోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అగ్ని బాధిత కుటుంబానికి టీడీపీ భరోసా

**బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించిన మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య**

**సీతారాములు కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ**

**ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని మండల కమిటీ హామీ**



**ఎటపాక, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగట్ట గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన బుద్ధుల సీతారాములు కుటుంబాన్ని గురువారం టీడీపీ మండల కమిటీ నాయకులు పరామర్శించి, అండగా నిలిచారు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో సీతారాములు పూరిల్లు పూర్తిగా దగ్ధమై, సుమారు 5 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. సర్వం కోల్పోయి రోడ్డున పడిన ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎటపాక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తక్షణమే స్పందించారు. టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య తన వంతుగా 3,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు బాధిత కుటుంబానికి కావాల్సిన నిత్యావసర వస్తువులు, స్టీలు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సీతారాములు కుటుంబానికి టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన పరిహారాన్ని త్వరగా వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల కమిటీ అధ్యక్షులు పెరలా వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు టేకుమల్ల రూప లక్ష్మి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సాయలి బాబు, సొసైటీ డైరెక్టర్ రాసాల నరసింహరావు, 275 బూత్ ఇంచార్జి ముత్యం నరేష్ గౌడ్, టీడీపీ నాయకులు ముక్క కిరణ్, గుండాల గ్రామ ఉపాధ్యక్షులు నడిపింటి వెంకన్న, టీడీపీ నాయకులు దానె రాజు, మడివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హోళగుంద మండలంలో ఈ దురుగాలులు,ఉరుములు,మెరుపుల బీభత్సం

**కోగిలతోటలో పిడుగుపాటుకు ఎద్దు మృతి,**

**హోన్నూర్ వద్ద సిద్ధప్ప కొండపై పిడుగుపాటుకు చెలరేగిన మంటలు**

**ఈదురు గాలులకు హోళగుంద బస్టాండ్ లో కూలిన ఐమాక్స్ పోల్**







**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా సంభవించిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నష్టాన్ని మిగిల్చింది. పిడుగులు పడటంతో పశువులు మృత్యువాత పడగా, మరోవైపు కొండపై మంటలు చెలరేగి పర్యావరణానికి నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని కోగిలతోటలోని గరుబు గడ్డపై నివాసం ఉంటున్న బోయ గిడ్డయ్యకు చెందిన ఎద్దు పిడుగుపాటుకు గురై మరణించింది. సాయంత్రం 6:45 గంటల సమయంలో తన నివాస ఆవరణంలోని కొట్టంలో వ్యవసాయానికి ఉపయోగించే రెండు ఎద్దులను గిడ్డయ్య కట్టేశాడు. ఒక్కసారిగా ఉరుములతో కూడిన పిడుగు పడటంతో అందులో ఒక ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. మరో ఎద్దు స్పృహతప్పి పడిపోయింది. ఈ ఘటనలో సుమారు 70 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మండల పరిధిలోని హెున్నూరు కొట్టాలకు ఆనుకొని ఉన్న సిద్ధప్ప కొండపై పిడుగు పడటంతో భారీ ప్రమాదం సంభవించింది. పిడుగు పడిన ధాటికి కొండపై ఉన్న గడ్డికి నిప్పు అంటుకుని మంటలు భారీ స్థాయిలో వ్యాపించాయి. ఈ మంటల వల్ల కొండపై ఉన్న చెట్లు, గడ్డి కాలిపోవడమే కాకుండా, చిన్న చిన్న పక్షులు సజీవ దహనమయ్యాయి.ఈదురు గాలుల బీభత్సానికి హోళగుంద మండల కేంద్రంలోని స్థానిక బస్టాండులోని ఐమాక్స్ పోల్ కూలిపోయింది. దీనిపై ఉన్న నాలుగు సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. స్తంభం రోడ్డుకు అడ్డంగా పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పీడీఓ రాజశేఖర్ గౌడ, పోలీస్ కానిస్టేబుల్ సుధాకర్ స్థానిక యువకుల సహాయంతో తక్షణమే స్పందించి స్తంభాన్ని తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించారు.

# కార్డన్ అండ్ సెర్చ్‌తో నేరాలపై కఠిన చర్యలు

**మూడు సబ్‌డివిజన్‌లలో భారీ తనిఖీలు -- వందలాది వాహనాల పరిశీలన**



**బాపట్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో నేర నియంత్రణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రేపల్లె, బాపట్ల, చీరాల సబ్‌డివిజన్‌ల పరిధిలో గురువారం జరిగిన ఈ తనిఖీలలో అనుమానాస్పద కార్యకలాపాలపై కఠిన నిఘా పెట్టారు. మొత్తం 210 మంది పోలీసులతో మూడు ప్రాంతాల్లో సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.రేపల్లె సబ్‌డివిజన్‌లో డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చుండూరు మండలంలోని మండూరు గ్రామంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ చర్యల్లో చుండూరు సీఐ ఆనందరావు, రేపల్లె టౌన్ సీఐ మల్లికార్జునరావు, రూరల్ సీఐ సురేష్‌బాబు, వేమూరు సీఐ ఆంజనేయులు సహా సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. ధ్రువపత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక కారును సీజ్ చేశారు.చీరాల సబ్‌డివిజన్‌లో డీఎస్పీ ఎం.డి. మొయిన్ ఆధ్వర్యంలో చీరాల వన్ టౌన్ పరిధిలోని విజిలిపేటలో సోదాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సుబ్బారావు, టూ టౌన్ సీఐ అశోక్ కుమార్, రూరల్ సీఐ శేషగిరి, ఇంకొల్లు సీఐ రమణయ్యతో పాటు ఇతర అధికారులు కలిపి 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.బాపట్ల సబ్‌డివిజన్‌లో డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి ఆదేశాల మేరకు మార్టూరు రూరల్ సీఐ బి. నాగభూషణం ఆధ్వర్యంలో పర్చూరు ప్రాంతంలోని ఇందిరా కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో యద్దనపూడి ఎస్‌ఐలు గోపి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసులు సీజ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ చర్యల్లో మొత్తం 90 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రతి ఇంటిని పరిశీలిస్తూ అనుమానితులను ప్రశ్నించినట్లు అధికారులు తెలిపారు. గంజాయి విక్రయాలు, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.సమాజంలో శాంతిభద్రతలు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. అనుమానాస్పద సమాచారాన్ని ప్రజలు 112 నంబర్‌కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు... సైబర్ నేరాల బారిన పడవద్దు.... మరియు వాట్సాప్ మరియు టెలిగ్రాం వ్యాప్ లలో వచ్చే ఎపికెఫైల్స్ డౌన్లోడ్ చేయవద్దు.....


ఎటియం వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐపియస్

**నంద్యాల ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి** అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని , ఎ టి ఎం సెంటర్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని మరియు వాట్సాప్, టెలిగ్రామ్ లలో వచ్చే ఎ పి కె పైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయరాదని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్ జిల్లా ప్రజలకు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరం ఉందని వి ఎచ్ మా ఎ టి ఎం కార్డు పనిచేయటం లేదు, మా బంధువులు హాస్పిటల్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు అవసరం ఉన్నాయని) ఎవరైనా చెప్పి ఫోన్ పే లేదా గూగుల్ పే చేస్తాం మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు. అనుమానం వస్తే వెంటనే డయల్ -100 కి కాల్ చేయండి. అపరిచిత వ్యక్తులు ఫోన్ పే లేదా గుగూల్ పే ద్వార పంపే డబ్బు వారు సైబర్ నేరాల ద్వార పొందిన డబ్బు అయితే మీరు చట్టపరంగా ఇబ్బంది పడతారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వ్యక్తులతో లేదా దొంగపని చేసిన వ్యక్తులతో లావాదేవీలు చేసిన మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్రిజ్ చేయబడతాయి. (అనగా ఎటువంటి లావాదేవీలు మీ అకౌంటు ద్వార జరగబడవు) కావున ప్రజలందరూ ఎ టి ఎం ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు. వాట్సాప్ మరియు టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే ఎ పి కే ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయకూడదని తద్వారా మీయొక్క మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లడమే కాకుండా మీ యొక్క వ్యక్తిగత సమాచారం కూడా ఇతరులకు వెళ్లే అవకాశం ఉంది.

**ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు:**

ఎ టి ఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు.పని చేయని ఎ టి యం ల వద్ద "అత్యవసరం" ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు.మీ బ్యాంక్ వివరాలు, ఓ టి పి లు ఎవరికీ ఇవ్వొద్దు.అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి లేకుంటే డయల్ 100 కి కాల్ చేయండి. ఎలాంటి ఎ పి కే ఫైల్స్ లను డౌన్లోడ్ చేయవద్దు అప్రమత్తంగా ఉండండి...సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్‌కు కాల్ చేయండి లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు సి వై బ్రాంచ్ క్రైమ్.గవర్నమెంట్ ఇన్ లో ఫిర్యాదు నమోదు చేయండి, అనుమానం కలిగితే అక్కడే ఉండి



డయల్ 100 కి ఫోన్ కాల్ చేయండి లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు గానీ, జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయంలోని ఇన్స్పెక్టర్ గారిని సంప్రదించండి. నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్ విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ విద్యాసంస్థలు విజయభేరి.

**ముత్తుకూరు, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఎస్.ఆర్ విద్యాసంస్థలు విజయభేరి మోగించినాయి. ఈ నేపథ్యంలో పిడతా పోలూరు, నెల్లూరు కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. గురువారం ఆ విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ భాగంలో పలుకూరి వాణి(466) అంబటి సాయిస్ఫూర్తి (465) మల్లు కళ్యాణి( 465) వై వర్షిత రెడ్డి (465) మరియు 50 మంది విద్యార్థులు 460 మార్కులు సాధించినట్లు యాజమాన్యం తెలియజేసింది. బైపీసీ విభాగంలో వి తనుజ (449) ఎం ప్రణతి (449) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ కోర్సు నందు కే మిధిల్ (990) ఎం వంశీ వర్ధన్ రెడ్డి( 989) బి సౌమ్య( 989) మార్కులు సాధించగా 30 మంది విద్యార్థులు 980కు పైగా మార్కులు పొందినట్లు తెలిపారు. బైపీసీ విభాగంలో ఎస్ కే సుభాని( 983) ఎస్ కే తరణం నిగర్ ( 979) మార్కులు సాధించినట్లు తెలియజేశారు. విద్యాసంస్థల చైర్మన్




వరదారెడ్డి , డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, జీఎం రాజేంద్రప్రసాద్, డిజిఎం గోవర్ధన్ రెడ్డి జోనల్ ఇన్చార్జి కే శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ తో పాటు అధ్యాపకులు అభినందించినారు

# పలు ఎరువులు దుకాణాల్లో విత్తనాలు ఎరువులు సీజ్ చేసిన జిల్లా అధికారులు





**1,65,600 విలువ గల,240 కేజీలు సిజ్.**

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ):**ఎమ్మిగనూరు ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న త్రివేణి ఆగ్రో ఎంటర్ప్రైజెస్ నందు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా విత్తనాలను తనిఖీ నిమిత్తం జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్. వరలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణం తనిఖీలో భాగంగా కొత్తిమీర విత్తనాలకు సంబంధించి లైసెన్సు కంపెనీ లైసెన్సు ఎక్స్పైర్ అయి మరియు బిజినెస్ చేస్తున్నందుకు విత్తనాలను సీజ్ చేయడం జరిగినది. దీని ఖరీదు రూ. 1,65,600-00 మొత్తం 240 కేజీలు మరియు మైక్రో న్యూట్రియన్స్ ఎరువులు ఎరువుల లైసెన్సులో ఓ ఫారం ఇంక్లూడ్ చేయనందుకు గాను 180 ఎస్త్ర గాను రూ.46480/-ఎరువులను సీజ్ చేయడమైనది మరియు విత్తనాలకు సంబంధించి పత్తి విత్తనాలకు సంబంధించి విత్తన కంపెనీ ఎసెన్ లైసెన్స్ ఎక్స్పైర్ అయ్యి బిజినెస్ చేస్తున్నందుకు గాను 80 ప్యాకెట్లు దీని విలువ రూ 72080/- మరియు కొత్తిమీర విత్తనాలు సంబంధించిన కంపెనీ లైసెన్సు ఎక్స్పైరీ బిజినెస్ చేస్తున్నందుకు గాను 30 ఎస్త్ర విలువ రూ 14400/- స్టాఫ్ సేల్ ఇవ్వడం జరిగినది, స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయనం దుకుగాను మరియు పురుగు మందులు విత్తనాలు ఒకే చోట ఉంచి బిజినెస్ చేయవద్దని మరియు సెపరేట్గా ఉంచి బిజినెస్ చేయాలని తెలిపారు.మరియు కిరణ్ హైబ్రిడ్ సీడ్స్ లో విత్తనాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లోవ్యవ సాయ విస్తరణ అధికారి నరసింహులు,రసూల్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కష్టాలు తీర్చిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

గౌరీదేవిపేటలో జెసిబితో కాలువల తవ్వకం

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



**ఎటపాక, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** ఎండలు ముదురుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు నడుం బిగించారు. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట పంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యకు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు శాశ్వత పరిష్కారం చూపారు. గౌరీదేవిపేట గ్రామంలోని బుడిపిటి నాగేశ్వరరావు (దావీదు) ఇంటి నుండి గడ్డం వెంకటేశ్ ఇంటి వరకు గత కొంతకాలంగా తాగునీరు అందక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా నీటి ఎద్దడి మరింత ఎక్కువ కావడంతో ఈ విషయాన్ని గ్రామస్థులు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై తక్షణమే స్పందించిన ఆయన, గురువారం సొంత చొరవతో జెసిబి యంత్రాన్ని ఏర్పాటు చేసి కాలువలు తవ్వించారు. పైపులైన్ మార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించి, నీటి సరఫరాను పునరుద్ధరించారు. తమ నీటి కష్టాలను తీర్చిన వైస్ ఎంపీపీ మంగేశ్వరరావుకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, వేసవిలో నీటి కోసం పడుతున్న అవస్థలను గుర్తించి తక్షణమే స్పందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, మాజీ ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, ముక్కెర భద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము పాల్గొని పనులను పర్యవేక్షించారు. అలాగే బుడిపిటి దావీదు, కంగాల కొండయ్య, ములకలపల్లి పుల్లారావు, సుదిపాక కామేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వరరావు, ములకలపల్లి బాబూరావు, గడ్డం నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎంపీటీసీ కరకా వెంకటరమణ



**మోతుగూడెం ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి)** బొడ్డగండి గ్రామపంచాయతీ పరిధిలోని సింధువాడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు పలు గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా మంచినీటి కొరత, కొత్త బోర్లు ఏర్పాటు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ భవనాలు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలను గ్రామస్తులు వివరించారు. పోలవరం జిల్లా గుర్తేడు మండలం బొడ్డగండి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆర్.ఎస్.ఎస్. రాజు ఆదేశాల మేరకు, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రఘుబాబు ఆధ్వర్యంలో, ఎంపీటీసీ కరకా వెంకటరమణ అధ్యక్షతన ఈ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందుగా మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాల్లో గుర్తించిన నిర్మాణ పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, 2029 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని పేర్కొన్నారు.గ్రామసభలో మంగంపాడు గ్రామ పెద్ద శరంకోట అబ్బాయిరెడ్డి, మంగంపాడు పేసా కమిటీ ఉపాధ్యక్షుడు నైని లచ్చిరెడ్డి, సింధువాడ పేసా కమిటీ ఉపాధ్యక్షుడు కీముడు సోమనాథ్ తదితరులు ప్రసంగించారు. చివరగా పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రఘుబాబు మాట్లాడుతూ గ్రామసభలో వచ్చిన ప్రతి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి-



**బుట్టాయగూడెం ఏప్రియల్ 16 (ప్రజాజ్యోతి):-** గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. బుట్టాయగూడెం మండలంలోని కెఆర్ పురం ఐటిడిఎ కార్యాలయం వేదికగా గురువారం గిరిజన రైతులకు భారీ లబ్ధి చేకూరింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ సంస్థ ఆధ్వర్యంలో 20 ట్రాక్టర్లు,20 పవర్ టిల్లర్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని,ఆధునిక యంత్రాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం లబ్ధిదారులకు ట్రాక్టర్లను,పవర్ టిల్లర్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, బుట్టాయగూడెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకం

## -పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు-



**బుట్టాయగూడెం ఏప్రియల్ 16 (ప్రజాజ్యోతి):-** జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.భారత జనగణన--2027 కార్యక్రమానికి సంబంధించి గృహ జాబితా,గృహ గణన ప్రక్రియను ఐటిడిఎ కార్యాలయం కోట రామచంద్రాపురం నందు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారికంగా ప్రారంభించారు.దీనిలో భాగంగా జీలుగుమిల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫోన్ ద్వారా ఆయన స్వీయ గణన రిజిస్ట్రేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని,ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం నిజమైన,ఖచ్చితమైన సమాచారాన్ని అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 మే 1 నుండి 30 వరకు గృహ గణన కార్యక్రమం నిర్వహించబడుతుంది.అలాగే పౌరులు స్వీయ గణన విధానం ద్వారా 2026 ఏప్రిల్ 16 నుండి 30 వరకు తమ వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని ఆయన అన్నారు. వెబ్‌సైట్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు స్వీయ గణన పూర్తి చేయవచ్చన్నారు.దీనిలో భాగంగా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి. అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలి.గణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలి.ఏవైనా సందేహాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1855 ను సంప్రదించవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు,ఐటిడిఎ పిఓ రాములు నాయక్,డిటి పెద్దిరాజు రెవెన్యూ సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జనగణన నమోదు పై శిక్షణ కార్యక్రమం





**దువ్వూరు, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )** జనగణన 2027 కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం గురువారం దువ్వూరు జడ్పీ హైస్కూల్ లో తహశీల్దార్ మరియు మరియు సెన్సస్ ఛార్జి ఆఫీసర్ సంజీవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ వినియోగం, మెళకువలు , ఫీడ్ బ్యాక్, సలహాలు మొదలగు విషయాలపై చర్చించామన్నారు. ఏప్రియల్ 16 వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజలు తమ కుటుంబానికి సంబంధించిన 33 రకాల సమాచారాన్ని అధికారిక వెబ్సైట్ లేదా యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు పూర్తయ్యిన తర్వాత పొందే స్వీయ గణన నంబరు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు. మే 1 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు జనగణనకు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో ప్రజల నుంచి సమాచారం ఎలా సేకరించాలి సమాధానాలను ఎలా నమోదు చేయాలి అనే అంశాలను వివరించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్యుమరేటరర్లు 40 మంది, సూపర్వైజర్స్ 7 మంది ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,ఉప తహసీల్దార్ లు కరీముల్లా,వేణు,మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి,ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సిమెంట్ ట్యాంకర్ అతి వేగానికి 8 మంది బలి

## మృతులలో కర్ణాటక వాసులుగా గుర్తించిన పోలీసులు.







**మంత్రాలయం ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ):** కర్నూలు జిల్లాలో ఇవాళ తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామ సమీపంలో కూలీలతో ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని ఎదురుగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలోనే 5 గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు అస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మరణించారు. ప్రస్తుతం మరో 9 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. మిగిలిన వారు ఎమ్మిగనూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ఆరేళ్ల చిన్నారి సహా ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. మృతులను కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), చెల్లి (6), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. కర్ణాటకలోని చిక్కమ గళూరు జిల్లా ఉదేవ, కణాయకన హల్లి, చెట్టిపల్లి గ్రామాల నుంచి సుమారు 21 మంది భక్తులు బొలెరో వాహనం (ఖా 46 - 9745) లో మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనం కోసం గత రాత్రి బయల్దేరారు . ఈ తెల్లవారుజామున సుమారు 3:30 గంటల సమయంలో మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామ సమీపంలోని ప్రమాద కరమైన మలుపు వద్దకు రాగావే. అతివేగంగా ఎదురుగా వస్తున్న సిమెంట్ బోడ్ ట్యాంకర్ (ఖా 32 ⁻జ 1117) బలంగా ఢీకొట్టడంతో బొలెరో వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రాలయం పోలీసులు దస్తగిరి బాబు, మల్లికార్జున తమ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించా లని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుం బాలకు పలువు రు రాజకీయ నేతలు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పామిడిలో కళాకారుల తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు

### స్వరరాగ నాటక కళాసమితి







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆధ్వర్యంలో రంగస్థల వేడుకలు. పామిడి ఏప్రిల్ 16 అక్షర టైమ్స్:--- మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో బుధవారం ఔత్సాహిక కళాకారులు తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ పశువైద్యాధికారి ఎం. దేవరాజు, ఆ సమితి గౌరవ అధ్యక్షులు పుంజా. కృష్ణారావుయాదవ్ లు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో జన్మించాడు. తెలుగు నేలపై నవయుగ వైతాళికుడు, సంఘసంస్కర్త, ఆధునిక గద్య రచయిత తెలుగు సాహిత్యంలో నూతన వరవడిని సృష్టించిన మహనీయుడు వీరేశలింగం పంతులు అని పేర్కొన్నారు. ఈయన వితంతు పునర్వివాహాలు, స్త్రీ విద్య, బాల్యవివాహాల నిర్మూలన తదితర సమాజ సేవ లపై పోరాటాలు చేసిన మహనీయుడని, 'రాజశేఖరచరిత్ర' వంటి రచనలతో తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిని చేకూర్చిన గొప్ప రచయితుడు, వివేకవర్ధిని అను పత్రికను స్థాపించి దాని ద్వారా సమాజంలో చైతన్యం తెచ్చాడు. కావున ఆయన జ్ఞాపకార్థం ఆనాటి ప్రభుత్వం ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఏప్రిల్ 16 తెలుగు నాటక రంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతికళాకారులు,రచయితలు ఈ దినంను తెలుగు నాటక రంగ దినోత్సవం వేడుకలు జరుపుకోవాలని కోరుతున్నాము. ఈ సందర్భంగా స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయంలో ఔత్సాహిక తెలుగు పౌరాణిక రంగస్థలం నాటక కళాకారులు ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆ సమితి గౌరవాధ్యక్షులు, ఎన్ని 1045 నాటకాలను ప్రదర్శించిన సీనియర్ కళాకారుడు, సీనియర్ జర్నలిస్ట్ పుంజా.కృష్ణారావుకు శాలవాగప్పి పుష్పాభిషేకం చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందిన గొప్ప కళాకారుడు ఆంథోనీరావుకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఎం దేవరాజు పూంజా.కృష్ణారావు యాదవ్, బెస్త.సుబ్రహ్మణ్యం, బెస్త ఓబులేష్, కదిరిపల్లి. గిలకనాగార్జున హనుమంతరెడ్డి చిన్న ఆంజనేయులు పెద్దతిరుపాలు, దేవరపల్లిఓబులేష్, మహబూబ్ పీరా,తదితరులు పాల్గొన్నారు.

## మోరగుడి--2 గ్రామ సచివాలయంలో విద్యుత్ సమస్య






**ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్ జమ్మలమడుగు** మోరగుడి గ్రామం పరిధిలోని మోరగుడి--2 గ్రామ సచివాలయం వద్ద కొంతకాలంగా విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. సచివాలయనికి సరైన విద్యుత్ స్తంభం సరఫరా లేకపోవడంతో కార్యాలయ పనులు సక్రమంగా సాగడంలేదు. విద్యుత్ అంతరాయాల కారణంగా కంప్యూటర్లు, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సర్టిఫికెట్లు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు నిరీక్షణ చేయాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తక్షణమే విద్యుత్ కనెక్షన్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, సచివాలయ సేవలు నిరవధికంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న షాపులకు ఫైన్ విధించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ గురువారం పట్టణంలోని కిరాణా షాపులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో రాజేశ్వరి కిరాణా షాపు నందు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్నందుకు షాప్ యజమానుకు మున్సిపల్ కమిషనర్ రూ: 4000/- ఫైన్ విధించి, ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ పట్టణ ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడరాదని అని పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ వాడకుండా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జయరాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎర్రి స్వామి మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ రవి, సానిటరీ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## గుంతకల్లులో రెండిళ్లలో చోరీ

**6.3 తులాల బంగారం, 2.5 వెండి, 15 వేలు నగదు చోరీ**



**గుంతకల్లు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడి బీభత్సం సృష్టించారు. కసాపురం రూరల్ ఎస్ఐ వెంకటస్వామి తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం సమీపాన నివాసముంటున్న డాక్టర్ రవి ఇంట్లో బుధవారం నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఇంట్లోకి దొంగలు చాక్య చాక్యంగా చేరబడి దొంగతనం చేస్తుండగా ఇంటిలోని వారు నిద్రలేచి చూడగా దొంగలు పారిపోయారని, అప్పటికే బీరువాలో ఉన్న 2 . 3 తులాల బంగారంను దొంగలించారని పోలీసులకు తెలిపారు. అలాగే సంజీవ్ నగర్ కాలనీలో సుశీలమ్మ తాళం వేసి నాలుగు రోజులు క్రితం బొంబాయికి పోయింది. ఇంటిలో ఎవరు లేరు అని గమనించిన దొంగలు బుధవారం రాత్రి సుశీలమ్మ ఇంటికి చేసిన తాళాన్ని పగలగొట్టి దొంగలు ఇంటిలోకి చొరబడి దొంగతనం చేస్తుండటంతో ఇంటి పక్కన వారు పోలీసులకు సమాచారం ఇచ్చి, అలాగే సుశీలమ్మ కూడా ఫోన్లో సమాచారం తెలపడంతో అప్పటికే సుశీలమ్మ బొంబాయి నుంచి గుంతకల్లుకు బయలుదేరి గుంతకల్లు దగ్గరలో ఉన్నానని నేను వస్తున్నానని తెలిపింది. సుశీలమ్మ ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాలోని 3 గ్రాముల బంగారు మాటీలు, 4 నాలుగు గ్రాముల రెండు బంగారు ఉంగరాలు, 2.5 వెండి చైను, 15 వేలు నగదు దొంగలించారని పోలీసులుకు తెలియజేసింది. కసాపురం పోలీసులు అనంతపురం నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి దొంగతనం జరిగిన రెండు ఇళ్లను పరిశీలించి, విచారణ చేపట్టారు.

## ప్రత్తిపాడులో వేగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఘన ఏర్పాట్లు

**-- ఆలయ కమిటీ చైర్మన్ వెలుగుల నాని**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడులో వేంచేసియున్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ వేగులమ్మ అమ్మ వారి జాతర మహోత్సవాలు ఈ నెల 9 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహించ నున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. వేగులమ్మ అమ్మవారి ఆలయంతో పాటు ప్రధాన రహదారి గాంధీ సెంటర్ నుంచి ఆంజనేయ స్వామి ఆలయ సెంటర్ వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 17న జాగారం ల్,18న శక్తి వేషాలు,గరగ నృత్యాలు,డీజే నృత్యాలు, కోబ్రా డాన్సులు 19న సంగీత విభావరి 20న వినూత్న బుర్రకథ తీర్థ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల కొండలరావు (నాని )తెలిపారు.అమ్మ వారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# బాపట్ల మున్సిపాలిటీకి కొత్త దిశ అభివృద్ధి, పారిశుద్ధ్యంపై కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టి

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరణ... సచివాలయాలపై ఆకస్మిక తనిఖీలు... సేవలు, ఆదాయ వనరుల పెంపుపై స్పష్టమైన ఆదేశాలు



**బాపట్ల ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపాలిటీని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా గురువారం కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు, అనంతరం మున్సిపల్ కార్యాలయ దస్త్రాలను పరిశీలించి అధికారులతో సమావేశమై పట్టణ అభివృద్ధి, సేవల మెరుగుదలపై దిశానిర్దేశం చేశారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్న కలెక్టర్, 34 వార్డులు, లక్షకు పైగా జనాభా కలిగిన బాపట్లకు వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. పనుల్లో వేగం, పారదర్శకత ఉండాలని, యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి పన్నుల ద్వారా వస్తున్న ఆదాయాన్ని మరింతగా పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సూర్యలంక పర్యాటక అభివృద్ధి నేపథ్యంలో బాపట్ల పట్టణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, వాణిజ్య సముదాయాల నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇటీవల అభివృద్ధి చేసిన పార్కుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చిన్నారుల కోసం మరిన్ని ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యాలను సాధించేందుకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. వీధుల్లో చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరచాలని, చెత్తను సంపదగా మార్చే చర్యలను ప్రోత్సహించాలని సూచించారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.టౌన్ హాల్‌ను ప్రజల అవసరాలకు వినియోగంలోకి తీసుకురావాలని, రహదారుల మధ్య డివైడర్లలో విస్తృతంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. భూముల కొనుగోలు, విక్రయాలు, ఆస్తి పన్నుల వసూళ్లపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఇక పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా చీరాల సమీపంలోని రామాపురం, పాండురంగాపురం బీచ్‌లలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా సైలింగ్, జెట్ స్కీ వంటి సదుపాయాలను ఈ నెల 19న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. వాడరేవు బీచ్ వద్ద బీచ్ షాక్ ఏర్పాటుపై కూడా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా యాదవకాలనీ స్వర్ణ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పరిశుభ్రత లోపంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై సిబ్బందిని మందలించారు. విధుల్లో నిర్లక్ష్యం, అశ్రద్ధగా వ్యవహరించిన డిజిటల్ అసిస్టెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. సచివాలయంలో హాజరు రికార్డులు, పెండింగ్ అర్జీలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు సేవలందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపిస్తే పనితీరు దెబ్బతింటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా సచివాలయ ఇన్‌చార్జ్ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, ఆర్ఓ అబ్దుల్ జబ్బార్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ సిహెచ్ కరుణ, సయ్యద్ నజీర్,తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో గొల్లప్రోలు విద్యార్థి జిల్లా ఫస్ట్





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) బోర శివారెడ్డి.**విద్యార్థిని సత్కరించిన జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు.దపిఠాపురం నియోజవర్గం, గొల్లప్రోలు సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎంపీసీ చదువుతున్న కె. అనూష 987 మార్కులతో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కాకినాడ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు అనూష సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటరావు బుధవారం తెలియజేశారు. ఈ విద్యార్థి ప్రతిరోజు 15 గంటలు పాటు సాధన చేసినట్టు ఆమె తెలియజేసింది. ఆధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లితండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమీ అని వివరించింది. తమ కుమార్తె జిల్లా టాపర్ గా నిలవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గొల్లప్రోలు జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాడ సూరిబాబు, బలి రెడ్డి గంగ బాబు బసా చిట్టిబాబు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కే. అనుష కు 1000 మార్కులకు గాను 987 ఎంపీసీ గ్రూపులో మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానంలో ర్యాంకు సాధించిన అనుష ను సత్కరించారు. ఆమెతోపాటు ఆమెకు సహకరించిన ఉపాధ్యాయులకి కళాశాల ప్రిన్సిపల్ కు సాలువ కప్పి సత్కరించారు. అనంతరం మామిడాల సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థి విజయం పై హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల బృందం కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు, అలాగే తోటి విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పించారు, ఈమెలాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పిఠాపురం నియోజవర్గం కు మంచి పేరు ప్రతిష్ట లు తేవాలంటూ పిల్లలకు అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు అనుషను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బసా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, మొగలి వీరబాబు, అక్కిరెడ్డి శ్రీను, తలారి కామరాజు, పేకేటి సుబ్రహ్మణ్యం, (సుబ్బు), తలాలి శ్రీనివాస్, దండు వీరబాబు, మొగలి రాజా, దొడ్డిపట్ల బాబు, జనసేన పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెన్సెస్ స్వీయ గణనపై కలెక్టర్ ఆదేశాలు

గ్రామాల్లో అవగాహన కల్పించాలి



**చింతూరు ఏప్రిల్ 16:ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెన్సెస్ స్వీయ గణన 2026, 27 కార్యక్రమంపై సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 నుండి 30వ తేదీ వరకు జరుగనున్న ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గురువారం చింతూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెన్సెస్ స్వీయ గణనను డిజిటల్ విధానంలో సెల్‌ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోర్టల్‌లో కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సచివాలయ సిబ్బందికి శిక్షణ సరిగా అర్థమవుతుందో లేదో ఆయన పరిశీలించి, ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చింతూరు మండలం మల్లెతోట గ్రామం, వీఆర్ పురం మండలం పత్తిపాక గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖి సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. ఏటపాక మండలంలోని నర్సింగ ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. కూనవరం గ్రామంలో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులతో గ్రామ సభలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కూనవరం మండలం పైడిగూడెం గ్రామంలో కాటన్ తయారీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలు పొందుతున్న శిక్షణ విధానం, శిక్షణ పొందుతున్న వారి సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణను సరిగా అర్థం చేసుకుని నేర్చుకుంటే మహిళలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్, గిరిజనేతరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, వివిధ మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, వివిధ శాఖల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పిఠాపురం, జగ్గంపేట సంతల అనే లేదు



**(ప్రజా జ్యోతి,) (స్పెషల్ స్టోరీ)** ఇన్నాళ్లు ప్రేమగా మేపుకున్న పాడిపశువులను రైతులు సంతలో విక్రయించడం జరుగుతుంది. అవి దళారీల ద్వారా కబేళ్ళకు చేరుకుంటున్నాయి..ఒకప్పుడు పాడి రైతులు ఈదులు పాలు ఇచ్చిన తర్వాత ఒట్టు పోయిన తర్వాత ఒట్టిపోయిన గేదెల్ని కొంతమంది ఈత పాలకు మేపేవారు. దానివల్ల పశువుల ధర కూడా తక్కువగా ఉండేవి. ఇప్పుడు ఆరోగ్యవంతమైన పాడి పశువులను పాలు దిగుబడు తగ్గిన వెంటనే సంతకి తోలుకు వచ్చి వేరే పాడిపశువుని మార్చుకోవడం జరుగుతుంది...కానీ ఈ పాల ఉత్పత్తి తగ్గిన గేదె మళ్లీ చీముడుకుని తయారుచేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ..బేరగాళ్లు ఎక్కువ రేటుతో ఆశ చూపించి మంచి ఆరోగ్యమైన వజ్ర కోటం పశువులను కబేలాకు తరలిస్తున్నారు..దీనివల్ల పాల ఉత్పత్తి రేటు పెరిగిపోవడం.. మంచి పశువులన్నీ కబేలాలో వధించబడడం మళ్లీ రైతులు అధిక రేటుతో పాడి పశువులను కొనడం ఈ పక్రియ లో రేటెంత కూడా సొసైటీ విక్రయం చేస్తున్న పాల మీద పడుతుంది..అంతేకాకుండా పశువుల సంతతి తగ్గిపోతుంది , దీనివల్ల కల్తీ పాలు వెలుగులోకి వస్తున్నాయి ప్రజల ఆరోగ్యంతో కొంతమంది చెలగాటం ఆడడం సర్వసాధారణం అయిపోయింది..అన్ని ఆరోగ్యంగా ఉండి కబేలాకి వెళ్లడం రైతంగ దేశంగా చెప్పుకుంటున్న మన భారతదేశ గౌరవానికి కూడా మచ్చ కలిగినట్టే..వెంటనే వజ్రకుటం ఉన్న కబేళ్లను మూసివేయాలని కొంతమంది పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దర్గాగా ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణలు పట్టించుకునే నాధుడు కురువాయే?



**తాళ్లపూడి, ఏప్రియల్ 16, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో ఆంజనేయస్వామి గుడి సమీపంలోని మలుపు వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కన కిందకు దిగే ప్రాంతంలో చెత్త సంచులు గుట్టలుగా పేరుకుపోవడంతో అక్కడి పరిస్థితి తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. స్థానికులసమాచారం ప్రకారం రోడ్డు మలుపు వద్దనే ఈ సంచులు గుట్టలు ఉండడం వల్ల వాహనదారులకు దృష్టి మాయమవుతూ ప్రమాదాలకు గురయ్య అవకాశం అవకాశం ఉంది ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతోంది. రోడ్డు పక్కన ఉన్న సంచులు, వ్యర్థాలు ఎప్పుడైనా కిందకు జారిపడే ప్రమాదం కూడా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు సంబంధిత అధికారులకు విన్నవిస్తున్నారు ఈ చెత్తను తక్షణమే తొలగించి రహదారిని శుభ్రపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కూడా వారు సూచిస్తున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, ప్రమాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు ఇప్పటికే ఆ ప్రాంతమంతా పలువురు ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో రోడ్డు వెడల్పు కుచించిపోయి ట్రాఫిక్ సమస్యలకు గురి కావడం జరుగుతుందని ప్రజలు తమ ఆవేదాన్ని వ్యక్తం చేస్తున్నారు

# యర్రవరం శ్రీ సూర్య కళాశాల విద్యార్థిని నవ్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

--466/470 మార్కులతో జిల్లా టాపర్ గా నవ్య శ్రీ



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కాకినాడ జిల్లా టాపర్ గా నిలిచిన శ్రీ సూర్య విద్యా సంస్థల విద్యార్థిని సమ్మెట్ల నవ్యశ్రీని జగ్గంపేట ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ శాలువా కప్పి పుష్పగుచ్చం అందచేసి అభినందించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన నవ్యశ్రీని,కళాశాల కరస్పాండెంట్ కొలుమల్ల వీర వెంకట సత్యనారాయణను జ్యోతుల అభినందించారు.నేటి విద్యా రంగంలో కళాశాలలు పోటీతత్వంతో పనిచేస్తున్నాయని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని నెహ్రూ కోరారు.వరుసగా ఐదు సంవత్సరాలుగా శ్రీ సూర్య విద్యా సంస్థలు తమ ప్రతిభ చాటుకుంటున్నాయని భవిష్యత్తులో ఇలాంటి ర్యాంకులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యలమంచిలి శేఖర్,శ్రీరామ్ ప్రసాద్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఒమ్మంగిలో రామిశెట్టి నాని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షులు రామిశెట్టి నాని జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో జరిగిన ఈ వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు.ఆయన రామిశెట్టి నాని చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నాని సేవలు,పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గిరిబాబు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామంలో నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పన నాయుడు,కొప్పన గంగారావు,సాధనాల అప్పారావు, తిరగటి మణి ప్రకాష్,పలివెల సూర్య ప్రకాష్,చింతపల్లి ఏసు తదితరులు పాల్గొన్నారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి రామిశెట్టి నాని కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల పోస్టులకు నోటిపికేషన్ విడుదల



**బనగానపల్లె ఎప్రిల్ = 16 ప్రజాజ్యోతి ప్రతినిది** బనగానపల్లె ప్రాజెక్టు (బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల) పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానిక వివాహిత మహిళలు అర్హులు. వయస్సు 21-35 ఏళ్ల మధ్య ఉండాలి. ఏప్రిల్ 23 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత జణూరా ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలి.ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

# మహిళలు విద్యార్థినిల భద్రతపై అవగాహన కార్యక్రమం

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** స్థానిక శ్రీ బీజవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల నందు కడప ఎస్పి గారి ఆదేశాల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ అధికారి రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ మరియు కమ్యూనిటీ పోలీసింగ్ వంటి కార్యక్రమాల పైన కళాశాలలోని విద్యార్థినులకు మెప్మా మరియు ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో స్త్రీలు పిల్లల పై నేరాలు వాటిపట్ల కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ జీవితం దేవుడిచ్చిన ఆశీర్వాదం అని డిస్టిక్ హెడ్ క్వార్టర్ ఎస్పీ గారి ఆధ్వర్యంలో సైబర్ సెల్ అనేటువంటి యాప్ ఉంటుందని ఇటువంటి సురక్షితమైన యాప్ లను అందుబాటులో ఉంచుకోవాలని శక్తి యాప్ ఇతర మహిళల భద్రత యాప్ లను ప్రతి మహిళ తన ఫోన్ లో అందుబాటులో ఉంచుకొని తల్లిదండ్రులకు మనం ఏ ప్రదేశం లోనైనా ఎంతసేపు ఉన్నామో ఎప్పటి వరకు ఉంటాము అనేటువంటి సమాచారాన్ని ఇవ్వటానికి భరోసాగా ఉంటుందని ఏదైనా అవాంతరం జరిగితే తమను తాము కాపాడుకోవడానికి ఈ యాప్



ఉపయోగపడుతుందని సైబర్ క్రైమ్ ద్వారా విద్యార్థులలో ఎవరైనా బ్లాక్ మెయిల్ చేసిన ఫోటోలను కానీ వీడియోలను కానీ మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడినప్పుడు తప్పు చేయని వారు ఎటువంటి బలహీనమైన నిర్ణయం తీసుకోకుండా ఒక్కగానొక్క జీవితాన్ని ఆశీర్వాదంగా భావించి ధైర్యంగా ఇటువంటి వాటిని ఎదుర్కోగల మనో ధైర్యాన్ని కలిగి ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థిని తమ జీవితంలో బాధ్యతాయుతమైనటు వంటి ఉద్యోగాలను పొందులాగున తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని విద్యార్థి దశలో చదువు పైన ఏకాగ్రత ఉంచి




పట్టుదలతో జీవితంలో మంచి స్థానంలో ఉండాలని ఈ విషయాలు ఇతరులకు కూడా తెలియజేయాలనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ సుప్రజ మహిళ పోలీస్ స్టేషన్ సిఐ యల్లం రాజు బద్వేల్ అర్బన్ సిఐ రామకృష్ణ ఎస్సై కొండారెడ్డి రూరల్ సిఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల ధార - జల హారతి కార్యక్రమం నిర్వహించిన : ఎంపీటీసీ



**గోపవరం ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కె. రితేష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈరోజు బద్వేల్ మండలం తిప్పనపల్లె పంచాయతీ సచివాలయం పరిధిలో'జలధార - జలహారత కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. తిప్పనపల్లె మాజీ ఎంపీటీసీ కాటం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బద్వేల్ మండలం క్లస్టర్ ఇన్చార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి మరియు బద్వేల్ ఎంపీడీవో రమణారెడ్డి పాల్గొన్నారు. సాగునీటి వనరుల సంరక్షణ మరియు ప్రతి ఎకరాకూ నీరు అందించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా, నీటి ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగసాని వేణుగోపాల్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బిజివేముల మహేంద్ర రెడ్డి, కాటం వెంకటసుబ్బారెడ్డి, ఇరిగేషన్ జేఈ స్థానిక రైతులు మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాగలమర్రి వాసవి కళాశాల ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం...




**చాగలమర్రి , ఏప్రిల్ 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**చాగలమర్రిలోని వాసవి జూనియర్ కళాశాల విద్యార్థులు 2025--2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో తాలూకా స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారు. మొత్తం 7 మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించడం విశేషం. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నాణ్యమైన బోధన మరియు తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ శివరాం రెడ్డి మరియు సీఈవో రామకృష్ణ భగవాన్ తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రఘురామ్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపగలరని మా విద్యార్థులు మరోసారి నిరూపించారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కళాశాల అన్ని విధాలుగా సహకరిస్తుంది" అని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కళాశాల కరస్పాండెంట్ రమణ గుప్తా, కృష్ణం శివప్రసాద్, సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి, విద్యాసాగర్, కోశాధికారి రామ శేషయ్య, సభ్యులు మాధవ్ మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## అన్నవరం దేవస్థానం ఈఓగా చక్రధరరావు భాధ్యతల స్వీరణ



**అన్నవరం, గురువారం 16.04.2026 (ప్రజా జ్యోతి) ;**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రత్నగిరి శ్రీ వీర వెంకట దేవస్థానం పూర్తి అదనపు బాధ్యతల ఇంచార్జి కార్యనిర్వహణ అధికారిగా నల్లం సూర్యచక్రధరరావు గురువారం ఉదయం విధుల్లో చేరారు. ఈ మేరకు ఆయన దేవస్థానం పరిపాలనా విభాగం కార్యాలయం అధికారిక దస్త్రాల్లో దస్తఖతు చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థానం ధర్మకర్తల పాలక మండలి వంశపారం పర్య ధర్మకర్త రాజా ఐవి రోహిత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సూర్యచక్రధర రావు వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా సేవలను అందించి అన్నవరంనకు ఇటీవల బదిలీపై వచ్చారు. గతంలో ఈయన అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా కూడా విధులను నిర్వర్తించారు.

## హోళగుంద నూతన తాసిల్దార్ ను సన్మానం

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కూటమి నాయకుల వినతి**



**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారు లక్ష్మీ రాజు ను గురువారం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పంపాపతి,ఎర్రి స్వామి,కోగిలతోట శేశిరెడ్డి,ఆంజనేయులు,బిజెపి నాయకులు సులువాయి జగదీష్ తదితరులు మర్యాదపూర్వకల గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్‌ను శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు కీలక సమస్యలను తాసిల్దార్ దృష్టికి నాయకులు తీసుకెళ్లారు.:మండలంలో రైతులను పట్టిపీడిస్తున్న మిగులు భూములు మరియు చుక్కల భూముల సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని కోరారు.రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, పారదర్శకమైన సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజలకు అవసరమైన రెవెన్యూ పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని కోరారు. మండల అభివృద్ధికి మరియు రైతుల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని, అధికారులు ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**- కష్ట సమయంలో పేదలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు**





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం వంటిదని ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58 వ డివిజన్ కు చెందిన ముగ్గురికి సుమారు లక్షన్నర రూపాయలు విలువగల సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బోండా ఉమా చేతుల మీదుగా ఆంధ్రరాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ పేద ప్రజలకు కష్ట సమయంలో కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే చెందుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకం ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై నిర్మూలనపై కళాజాత



**హోళగుంద, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి న్యూస్:** హెుళగుంద మండల కేంద్రం నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కర్నూలు కళాజాత ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆలూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ నరసమ్మ, జిల్లా స్త్రీ సంక్షేమ అధికారులు శారదమ్మ, పద్మ, శ్రీలక్ష్మి, ఎస్సై దిలీప్ కుమార్,మండల ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శిభారాణి, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాలికలకు 18 సంవత్సరాలు, బాలురులకు 21 సంవత్సరాలు పూర్తయినప్పుడే వివాహాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బాల్యవివాహాలు చేపడితే బాలికలు ప్రసవం అనంతరం పుట్టిన బిడ్డ అవిటి, అంగవికలత్వం తదితర బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉన్నందున ప్రతి తల్లి తండ్రి అవగాహన కలిగి ఉండి బాల్యవివాహాలు చేయకూడదని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలతో బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేపట్టారు. అదేవిధంగా కళాజాత చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన ర్యాలీ పాల్గొన్న పోలీసు అధికారులు




**చింతూరు, ఏప్రిల్ 16: ప్రజాజ్యోతి** పోలీసుల ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన కల్పించేందుకు బాలికలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ హేమంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల లు లేదా కళాశాలల్లో ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అటువంటి ఘటనలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని, గృహ హింసకు వ్యతిరేకంగా సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళా భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో మహిళలు, చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో దోమతెరల పంపిణీ మలేరియా నివారణపై అవగాహన



**చింతూరు, ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి** పేగా పంచాయతీ పరిధిలోని వేదురులగూడెం గ్రామంలో దోమతెరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ మాజీ సర్పంచ్ పాయం చంద్రయ్యా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేగా పంచాయతీలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్న గ్రామం వేదురు లగూడెం కావడంతో మొదటగా ఇక్కడ దోమతెరల పంపిణీ చేపట్టామని తెలిపారు. పంచాయతీ పరిధిలో మొత్తం ఎనిమిది గ్రామాలకు దోమతెరలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ప్రజలు దోమతెరలను సరైన విధంగా ఉపయోగించుకోవడం ద్వారా మలేరియా వంటి వ్యాధులను నివారించుకోవచ్చని సూచించారు. అలాగే దోమతెరల ఉపయోగం, వాటి వల్ల కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేగా పంచాయతీ సొసైటీ చైర్మన్ చిట్టిబాబు, వార్డ్ సభ్యుడు శివయ్య, యువ నాయకుడు రఘు, మలేరియా విభాగం జిల్లా కన్సల్టెంట్ చంటి బాబు, సూపర్వైజర్ సవలం రామయ్య, ఎంఎల్హెచ్పీ పి. రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్లు సరియం సంజీవరావు, కోటేశ్వరావు, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సునీత, పొజ్జమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సానిటేషన్ సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**బాపట్ల ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని సానిటేషన్ సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి దిశగా హాఫ్ డే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో హాఫ్ డే కెపాసిటీ బిల్డింగ్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ సానిటరీ వర్కర్స్ ఆన్ ఎస్‌బిఎం (యు) 2.0 (బ్యాచ్-2) పేరిట ఈ కార్యక్రమం జరిగింది. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 లక్ష్యాలకు అనుగుణంగా సిబ్బంది పనితీరును మెరుగుపర్చేందుకు పరిశుభ్రత నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ పారుదల, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, ఎస్ఏసీ బోర్డు డైరెక్టర్ ఎం. వెంకటరమణయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్




కరుణ,పాల్గొన్నారు. శిక్షకుడిగా డాక్టర్ ఎల్. వెంకటేశ్వర్లురావు పాల్గొని సానిటేషన్ సిబ్బందికి ప్రాయోగిక సూచనలు, భద్రతా చర్యలు, పనితీరులో మెరుగుదలకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. జిల్లా కోఆర్డినేటర్లుగా చి. సుధీర్ కుమార్, నాయక్ కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో సానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను క్షేత్ర స్థాయిలో సమర్థంగా అమలు చేస్తే బాపట్లను మరింత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సూపర్వైజర్లు, సానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తుల మధ్యలో పోలీస్ ఆఫీసర్..

## ఆకట్టుకుంటున్న మోహన్ లాల్ కొత్త సినిమా లుక్!

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వరుస ప్రయోగాలతో బాక్సాఫీస్ వద్ద తన జోరును కొనసాగిస్తున్నారు. గతేడాది 'తుడరుమ్' చిత్రంలో ట్యాక్సీ డ్రైవర్‌గా, 'హృదయపూర్వం'లో ప్రేమికుడిగా వైవిధ్యమైన నటనతో మెప్పించిన ఆయన, ఇప్పుడు ఖాకీ చొక్కా ధరించి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తరుణ్ మూర్తి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ చిత్రానికి 'అతిమనోహరం' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 'తుడరుమ్' వంటి విజయవంతమైన సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళీల నుతన సంవత్సర పండుగ అయిన 'విషు' రోజున ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తూ చిత్ర బృందం అధికారిక ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వామి భక్తుల మధ్య మోహన్ లాల్ పోలీస్ యూనిఫాంలో గంభీరంగా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇందులో ఆయన 'లవ్ లాజన్' అనే విభిన్నమైన పాత్రను పోషిస్తుండటం విశేషం. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాతో పాటు మోహన్ లాల్ చేతిలో 'పేట్రియాట్', అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'దృశ్యం 3' వంటి క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉండటంతో మాలీవుడ్ వర్గాల్లో సందడి నెలకొంది.




# అక్కినేని హీరో క్రేజీ అప్‌డేట్స్



అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. 2025లో 'తండేల్' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చైతు, ఇప్పుడు అదే ఉత్సాహంతో వరుస ప్రాజెక్టులను పట్టాలెక్కిస్తున్నారు. తాజాగా, ఆయన తన రాబోయే చిత్రాల గురించి ఆసక్తికరమైన అప్‌డేట్స్ పంచుకున్నారు. మ్యాజికల్ థ్రిల్లర్ 'విరూపాక్ష'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య 'వృషకర్మ' అనే భారీ బడ్జెట్ చిత్రంలో నటిస్తున్నారు. ూఎఅఅ బ్యానర్‌పై భోగవల్లి బాపినీడు నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఓ ఇంటర్వ్యూలో చైతు మాట్లాడుతూ.. "వృషకర్మ షూటింగ్ ఇప్పటికే 85 శాతం పూర్తయింది. కేవలం 15 శాతం మాత్రమే మిగిలి ఉంది. ఈ సినిమా కథ చాలా కొత్తగా, వినూత్నంగా ఉంటుంది" అని తెలిపారు. ఇందులో చైతు సరసన అందాల భామ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. చైతన్య తన ఓటీటీ అరంగేట్రం చేసిన 'ధూత' వెబ్ సిరీస్ ఎంతటి విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆ సూపర్ హిట్ సిరీస్‌కు సీక్వెల్ ధూత–2 రాబోతోంది. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలోనే తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ గురించి చైతు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ సిరీస్‌కు సంబంధించిన స్క్రిప్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే షూటింగ్ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న చైతన్య, అటు వెండితెరపై 'వృషకర్మ'తో, ఇటు ఓటీటీలో 'ధూత–2'తో ప్రేక్షకులను మరోసారి థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నారు. విలక్షణమైన కథలను ఎంచుకుంటూ చైతు సాగిస్తున్న ఈ ప్రయాణం అక్కినేని అభిమానులకు ఫుల్ జోష్ ఇస్తోంది.

# బ్లాక్‌బస్టర్ సినిమా ఫ్రాంచైజీలో అశోక్ గల్లా

ఫ్రెండ్‌షిప్ బ్యాక్‌డ్రాప్‌లో 2018లో విడుదలైన చిత్రం హుషారు.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్ రానుంది. నలుగురు స్నేహితులు కలిసి చేసే సాహసాలు ఎలా ఉంటాయి దర్శకుడు శ్రీహర్ష కొనుగంటి ఫన్నీగా చూపిస్తూ యూత్‌కు కనెక్ట్ అయ్యే ప్రేమ కథను చూపించాడు. ఇందులో తేజస్, దక్ష, అభినవ్, ప్రియా వంటి వారు నటించారు. అయితే, తాజాగా రానున్న పార్ట్–2లో అశోక్ గల్లా నటించనున్నారని తెలుస్తోంది. 'హీరో' సినిమాతో వెండితెరకు పరిచయమైన అశోక్ గల్లా.. మొదటి సినిమాతో ప్రేక్షకులను మెప్పించాడు. ఆ తర్వాత 'దేవకీ నందన వాసుదేవ' చిత్రంతో అలరించాడు. అయితే, ఇప్పుడు హుషారు–2 చిత్రంలో భాగం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ ప్రాజెక్ట్‌కు కూడా శ్రీహర్ష కొనుగంటినే దర్శకత్వం వహించనున్నారు. ఈ వార్త నిజమైతే, అశోక్ గల్లా కెరీర్‌లో ఒక ముఖ్యమైన మలుపు అవుతుంది. అశోక్ గల్లా తన తొలి చిత్రం 'హీరో'తో ఆకట్టుకున్నారు. బాక్సాఫీస్ వద్ద హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు ఈ ప్రాజెక్ట్ సరిగ్గా సెట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కుమారుడు, మహేశ్ బాబుకు మేనల్లుడిగా సినీ ఇండస్ట్రీలోకి అశోక్ ఎంట్రీ ఇచ్చారు. అయితే, మొదటి సినిమా హీరోతోనే ప్రేక్షకులను మెప్పించాడు. ఇప్పుడు హుషారు–2తో తన జోరు చూపేంచే ప్లాన్‌లో ఉన్నాడు.





# నిఖిల్ 'స్వయంభూ' నుంచి మొదటి పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ' ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

# అఖిల్ లెనిన్.. ఎట్టా ఎట్టా సాంగ్ రిలీజ్

అక్కినేని హీరో అఖిల్ నటిస్తోన్న తాజా చిత్రం 'లెనిన్'. ఈ మూవీకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పీ, సితార ఎంటర్‌టైన్మెంట్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ నెల 8న అఖిల్ పుట్టినరోజు సందర్భంగా 'లెనిన్' నుంచి కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఎట్టా ఎట్టా అంటూ సాగే లిరికల్ వీడియో పాటను విడుదల చేశారు. ఈ పాటకు భాస్కరభట్ల లిరిక్స్ అందించగా.. శ్రీకృష్ణ ఆలపించారు. ఈ సాంగ్ ఎస్‌ఎస్ తమన్ కంపోజ్ చేశారు. ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుందని ప్రకటించారు. ఇప్పటికే రిలీజైన ఓ సాంగ్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,